

స్వర్ణరథంపై ఊరేగిన గణనాథుడు

వివరాలు 4 లో

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

విలేకరులు కావలెను

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :186 సంపాదకులు: కలిచేటి వెంకయ్య గురువారం 4 జూన్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం


హాజరైన రాహుల్, ఖర్గే

ప్రమాణం చేయించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్

కేబినెట్లో సిద్ధరామయ్య తనయుడికి చోటు

ప్రమాణానికి ముందు డీకేకు ఫోన్ చేసిన సోనియా గాంధీ

అందరినీ కలుపుకుని పనిచేస్తానని సోనియాకు హామీ ఇచ్చిన డీకే



**కర్ణాటక:** నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లోని గ్లాస్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆయనతో ప్రమాణం చేయించారు. డీకే శివకుమార్ రాజ్యాంగం చేతపట్టుకుని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, మల్లు భట్టివిక్రమార్క తదితరులు మిగతా 2లో...

## ఇరాన్ యుద్ధం అబుదాబి కీలక నిర్ణయం..

ప్రవాస భారతీయులకు ఊరట!

అద్దెల పెంపుపై అబుదాబి నిషేధం

యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో నిర్ణయం

ఏటా 5 శాతం పెంచుకోవడంపై తాత్కాలిక నిషేధం

అక్కడి భారతీయుల ఖర్చుల్లో అద్దె భాగమే ఎక్కువ

రియల్ ఎస్టేట్ మార్కెట్లోనూ స్థిరత్వం



2 లో

## బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించండి

ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారిని కోరిన స్వచ్ఛ ఆంధ్రకార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



**విజయవాడ, సింధూరదర్శిని:**
విజయవాడ: బయో డిగ్రేడబుల్ (పర్యావరణ హితంగా భూమిలో కలిసిపోయే) ఉత్పత్తులను ప్రోత్సహించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ వారిని కోరారు. బందర్ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో పట్టాభిరామ్ మాట్లాడారు. ఛాంబర్స్ ప్రతినిధులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలకు స్వచ్ఛ ఆంధ్ర మిషన్ లక్ష్యాలు, వాటి అమలు తీరుని ఆయన వివరించారు. పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ప్రోత్సహించడం, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం, హరిత ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈలకు అవకాశాలను సృష్టించడం వంటి అంశాల పై నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ప్లాస్టిక్ వాడకాన్ని కూడా తగ్గించాలని పట్టాభిరామ్ కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ లోని దాదాపు 40వేల మంది వ్యాపారస్తులు ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తారని, పర్యావరణాన్ని కాపాడే విషయంలో సామాజిక బాధ్యతగా భవిష్యత్తులో అందరూ బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. బయో డిగ్రేడబుల్ ఉత్పత్తుల తయారీదారులకు ముడి పదార్థాలు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ సరఫరా చేస్తామని, ఆ ఉత్పత్తుల మార్కెటింగ్ బాధ్యతను మెప్మా, సెర్ప్ ద్వారా డ్వాక్రా గ్రూపులు, మిగతా 2లో...

## గొడ్డలి పార్టీకి విధ్వంసం తప్ప ఏమీ చేతకాదు


సీఎం చంద్రబాబు ఫైర్

డీఎస్సీ నియామకాలు అత్యంత పారదర్శకంగా జరిగాయని చంద్రబాబు స్పష్టీకరణ

పేటీఎం బ్యాచ్‌లతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

యోగాంధ్ర కార్యక్రమానికి నిధుల కేటాయింపుపై విమర్శలను తప్పుబట్టిన సీఎం

ప్రజలకు మంచి చేయడంలో పోటీ పడాలని రాజకీయ పార్టీలకు పిలుపు



**అమరావతి, సింధూరదర్శిని:** ప్రత్యర్థి పార్టీకి విమర్శలు, విధ్వంసం తప్ప మరేమీ చేతకాదని, వారిని గొడ్డలి పార్టీగా అభివర్ణిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. అమరావతిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోప ణలను తిప్పికొట్టారు. ఆరోగ్యకరమైన రాజకీ యాలు చేయలేని వారిని ప్రజలే బహిష్కరించాలని పిలు పునిచ్చారు. డీఎస్సీ నియామకాలపై మిగతా 2లో...

## డిఎస్సీ 2025ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాం: రాష్ట్ర హోంమంత్రి అనిత

**అమరావతి, సింధూరదర్శిని:**
డిఎస్సీ 2025ను ప్రభుత్వం అత్యంత పారదర్శ కంగా నిర్వహించిందని రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత అన్నారు.ఏపీ సచివాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చిత్తశు ద్ధితో ప్రజలకు జవాబుదారిగా పని చేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం కనీసం ఒక్క డిఎస్సీ ని కూడా నిర్వహించ లేకపోయిందని ఎన్నికలకు 60 రోజుల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ కేవలం 6100 పోస్ట్ లతో వేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.కాని మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో మెగా డిఎస్సీ నిర్వహించారని తెలిపారు.8 సంవత్సరాల నిరీక్షణ అనంతరం కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తే



ఇప్పుడు దాదాపు 8, 9 నెలల తరువాత రాద్ధాంతం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో డిఎస్సీలు సమర్థవంతంగా నిర్వహించారని, ఆయా డిఎస్సీల ద్వారా ఇప్పటి వరకు దాదాపు 2 లక్షల మంది ఉపాధ్యాయులుగా సేవలు అందిస్తున్నారని మంత్రి అనిత గుర్తుచేశారు. వాస్తవంగా రాష్ట్రంలో సుమారు 3.11లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉంటే వారిలో 60శాతం మంది ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోనే ఉద్యోగాలు సాధించారన్నది తేటతెల్లం అవుతుందని పేర్కొన్నారు. అంతెందుకు తాను సైతం 2001లో డిఎస్సీ ద్వారానే ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించానని 12సంవత్సరాల సర్వీసు తర్వాత రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావడం జరిగిందని తెలిపారు.అందుకనే నా అను భవంతో చెబుతున్నాను డిఎస్సీ నోటిఫికేషన్, ఎంపిక ప్రక్రియ, పోస్టింగ్స్ ఎలా మిగతా 2లో...

## ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టులను త్వరితిగతిన పూర్తి చేయాలి

పురపాలక సంఘాల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలి

ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఆన్‌లైన్‌లో బిల్లులు కనిపించాలి

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ, సింధూరదర్శిని:**
ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టుల అమలులో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారు లను ఆదేశించారు. ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత నిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారుల నిరంతర పర్యవేక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు. స్థానిక మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో బుధవారం మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ పనుల్లో ఎదురౌతున్న భూ, సాంకే



తిక, ఏజెన్సీ సమస్యల పరిష్కారమే వర్క్ షాపు లక్ష్యం అన్నారు.రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లతో ప్రతి నెల లేదా 15 రోజులకు ఒకసారి జోన్ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశాల ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతమవడంతో పాటు పనులపై మెరుగైన అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. 2019లో ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ద్వారా రూ.5,350 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ గత ప్రభుత్వం వాటిని వినియోగించుకోలేదని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.3,000 కోట్లతో పాటు ఇతర ప్రాజెక్టులను కూడా గత ప్రభుత్వంలో వినియోగించుకోలేదన్నారు.

స్వచ్ఛ భారత్, గ్రీన్ కార్పొరేషన్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించిన మంత్రి, మురుగునీటి శుద్ధి ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, చేసిన ప్రతి రూపాయి ఖర్చు ఆన్‌లైన్ లో నమోదు కావాలని ఆదేశించారు. వర్షాకాలానికి ముందే నీటి కాలుష్య నివారణ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. బాత్రూమ్‌లు, కిచెన్‌లు, టాయిలెట్ల నుంచి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ఎస్‌టీపీ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. ప్లాంట్ల నుంచి విడుదలయ్యే నీరు కాలువల్లోకి వెళ్లే సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల్లో ఎదురయ్యే ఆటంకాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ప్లాంట్ల ఏర్పాటులో భూసేకరణ, భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడంలో కలెక్టర్ల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి (వేస్ట్ టు ఎనర్జీ) లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విజయవాడ, నెల్లూరు, కొండపల్లి ప్రాంతాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించిన పనులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 20 వ తేదీలోపు పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 70కొత్త అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, మరో 5 అన్న క్యాంటీన్లను పది రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నరు. రాష్ట్రవ్యాప్తంగా 153లక్షల టన్నుల వ్యర్థాల్లో 128లక్షల టన్నుల వ్యర్థాలను తొలగించామన్నారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన ప్రాజెక్టులపై క్రమం మిగతా 2లో...

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

హాజరయ్యారు. డీకే శివకుమార్ కేబినెట్‌లో మాజీ సీఎం సిద్ధరామయ్య తనయుడు యతీంద్రకు చోటు దక్కింది. పరమేశ్వర ఏకైక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కర్ణాటక కొత్త మంత్రివర్గంలో 14 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తనకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారని డీకే శివకుమార్ వెల్లడించారు. పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని ఆమె సూచించినట్లు తెలిపారు. తన నాయకత్వంపై సోనియా గాంధీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు.ప్రమాణ స్వీకారానికి ముందు డీకే శివకుమార్ విలేకరులతో మాట్లాడుతూ, “సోనియా గాంధీ నాతో ఫోన్‌లో మాట్లాడారు. మొదటి నుంచి నాపై ఆమెకు చాలా నమ్మకం ఉంది. నన్ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది సోనియానే. అందరినీ కలుపుకుని పనిచేయాలని ఆమె సూచించారు. ఆమె నమ్మకాన్ని నిలబెడతానని, అందరినీ కలుపుకుని ముందుకు వెళతానని నేను హామీ ఇచ్చాను” అని వివరించారు.

## గొడ్డలి పార్టీకి విధ్వంసం తప్ప ఏమీ చేతకాదు

(మొదటిపేజీ తరువాయి)

వస్తున్న విమర్శలపై చంద్రబాబు స్పందిస్తూ, “డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీకి టీడీపీ ఒక బ్రాండ్. అధికారంలోకి రాగానే తొలి సంతకంతో పారదర్శకంగా నియామకాలు చేపట్టాం. స్పోర్ట్స్ కోటాపై కనీస అవగాహన లేకుండా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కేటగిరీలు నిర్ణయించి ఉద్యోగాలు ఇచ్చాం” అని వివరించారు. కొందరు తమ పేటీఎం బ్యాచ్‌ల ద్వారా ప్రభుత్వంపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏ అంశంపైనైనా మాట్లాడే ముందు అధ్యయనం చేయాలని హితవు పలికారు. “యోగాంధ్ర కార్యక్రమం కోసం రూ.10 కోట్లు కేటాయిస్తే దానిపైనా విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏ నిర్మాణాత్మక నిర్ణయం తీసుకున్నా బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన జరిగి 12 ఏళ్లు గడిచిపోయిందని, ఈ సమయంలో ప్రజలకు ఎవరు మంచి చేశారో అందరికీ తెలుసని చంద్రబాబు అన్నారు. అనవసర వివాదాలు సృష్టించడం మానుకుని, ప్రజలకు మేలు చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడాలని ఆయన సూచించారు.

## రష్యాలో నారా లోకేష్ పర్యటన...

గిగాచాట్, యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్ పై కీలక ప్రతిపాదనలు

మాస్కోలో రష్యా స్బేర్‌బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్‌తో మంత్రి లోకేష్ భేటీ

భారత్‌లో గిగాచాట్ ఏఐ, బ్యాంకింగ్ భద్రత టెక్నాలజీపై కీలక ప్రతిపాదనలు

విశాఖ ఫార్మా, వ్యవసాయ ఎగుమతిదారులకు ప్రత్యేక రుణాలు అందించాలని విజ్ఞప్తి

భారత్‌లో తమ కార్యకలాపాలను వివరించిన స్బేర్‌బ్యాంక్ ప్రతినిధి

లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపిన బ్యాంక్ యాజమాన్యం



సింధూరదర్శిని:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రభుత్వ నియంత్రణలోని అతిపెద్ద రిటైల్ బ్యాంకింగ్ సంస్థ స్బేర్‌బ్యాంక్‌తో కీలక చర్చలు జరిపారు. మాస్కోలో స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్‌తో భేటీ అయిన లోకేష్, భారత్‌లో బ్యాంకింగ్, టెక్నాలజీ, స్మార్ట్‌సిటీ రంగాలలో సహకారానికి సంబంధించి పలు ముఖ్యమైన ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... స్బేర్‌బ్యాంక్ అభివృద్ధి చేసిన ‘గిగాచాట్ ఎల్‌ఎల్‌ఎం’ను భారత బ్యాంకింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రిటైల్ రంగాలకు విస్తరించాలని కోరారు. పాశ్చాత్య ప్లాట్‌ఫారమ్‌లకు ఇది ఒక సురక్షితమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, దేశంలోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) నెట్‌వర్క్ భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు, స్బేర్‌బ్యాంక్ యొక్క అత్యాధునిక వాయిస్ రికగ్నిషన్, బయోమెట్రిక్ యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను భారత బ్యాంకింగ్ వ్యవస్థలో ఇంటిగ్రేట్ చేయడానికి సాంకేతిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా మున్సిపల్ కార్యకలాపాలను మెరుగుపరచడానికి స్బేర్‌బ్యాంక్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, స్మార్ట్ ట్రాన్సిట్ సర్వైలెన్స్ వంటి డిజిటల్ పరిష్కారాలను అందించాలని లోకేష్ సూచించారు. ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఏఐ ఇంజనీర్లను వేగంగా తీర్చిదిద్దేందుకు స్బేర్‌బ్యాంక్ యొక్క ప్రత్యేక శిక్షణా విధానమైన ‘స్కూల్ 21’ కోడింగ్ అకాడమీలను భారత్‌లోని ప్రధాన విద్యా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలోని ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం రూపాయి-రూబుల్ వాణిజ్యానికి అనుమతులు ఇవ్వడంతో పాటు, వ్యవస్థీకృత రుణాలు అందించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ సానుకూలంగా స్పందించారు. భారత్‌లో తమ కార్యకలాపాలను వివరిస్తూ, న్యూఢిల్లీలోని కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్య ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. బెంగళూరులోని తమ ఐటీ హబ్, రూపాయి-రూబుల్ వాణిజ్య లావాదేవీలకు సమన్వయ కేంద్రంగా పనిచేస్తోందని చెప్పారు. న్యూఢిల్లీ, ముంబైలోని తమ శాఖలు వ్యూహాత్మక వాణిజ్య కారిడార్లలో మౌలిక సదుపాయాల పెట్టుబడులకు గేట్‌వేలుగా ఉన్నాయని వివరించారు. మంత్రి లోకేష్ చేసిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని యెఫిమోవ్ హామీ ఇచ్చారు. మాస్కో కేంద్రంగా పనిచేస్తున్న స్బేర్‌బ్యాంక్, రిటైల్ బ్యాంకింగ్‌తో పాటు క్లౌడ్ సేవలు, కృత్రిమ మేధ (ఏఐ) రంగాల్లో విస్తరించిన భారీ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రిటైల్, 35 లక్షల కార్పొరేట్ ఖాతాదారులను కలిగి ఉన్న ఈ బ్యాంకు, 12,000 శాఖలతో ప్రతిరోజూ 8 కోట్ల మంది డిజిటల్ వినియోగదారులకు సేవలందిస్తోంది.

# బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించండి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా సంఘాలకు అప్పగిస్తామన్నారు. తద్వారా మహిళలు కూడా వ్యాపార మెళకువలు తెలుసుకుని, ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని చెప్పారు. ‘స్వయం’ అనే బ్రాండ్ పేరుతో వీటిని మార్కెట్‌లోకి విడుదల చేస్తామని చెప్పారు. ఇలా చేయడం వల్ల బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను వినియోగదారులకు తక్కువ ధరకు ఇవ్వగలుగుతామన్నారు. మెప్మాకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతమైన మంచి నెట్‌వర్క్ ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలతోనే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఇది ఒక మంచి ప్రయత్నం అని, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ వారి సహకారం, ప్రోత్సాహం కావాలని పట్టాభిరామ్ కోరారు. పర్యావరణ పరిక్షణ, సామాజిక బాధ్యత, మహిళలకు ఆదాయం, తక్కువ ధరకు బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులు అందుబాటులోకి రావడం... వంటి విషయాలు ఇందులో ఇమిడి ఉన్నాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలో ఈ ‘స్వయం’ బ్రాండ్ బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను మార్కెట్ లోకి విడుదల చేస్తారని పట్టాభిరామ్ చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ వారిని కూడా ఆహ్వానిస్తామని, తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ పరిధిలోని ‘స్వయం’ ప్రాజెక్టుతో పాటు ఇతర కార్యక్రమాలకు ఏపీ ఛాంబర్స్ పూర్తి మద్దతు ఇస్తుందని పట్టాభిరామ్‌కు హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యున్నత పరిశ్రమల సంస్థగా ఉన్న ఏపీ ఛాంబర్స్ ఈ మిషన్ లక్ష్యాలను ప్రచారం చేయడానికి, వాటిలో పాల్గొనడానికి తన సభ్య సంఘాలు, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తలను సమీకరిస్తుందన్నారు. ఈ సమావేశం ప్రభుత్వం, పరిశ్రమలు, ఛాంబర్స్ ప్రతినిధుల మధ్య సహకారానికి ఒక విలువైన వేదికగా నిలిచింది. ఈ సమావేశంలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ రావూరి సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బి.రాజశేఖర్, మెప్మా ఏఎండీ వెంకటేశ్వరరావు, బయోడిగ్రేడబుల్ ఉత్పత్తుల ఉత్పత్తిదారు హేమసాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

తప్పకుండా ఫాలోఅప్ చేస్తూ లక్ష్యాలను సాధించాలని, ప్రజలకు త్వరితగతిన ప్రయోజనాలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొంగూరు నారాయణ సూచించారు. ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల ఆర్థిక సంస్థ) చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ... పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భారీ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వందలాది ప్రాజెక్టులను రాష్ట్రంలోఅమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, 24 గంటల తాగునీటి సరఫరా సహా మౌలిక వసతులను మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ వ్యవహారాలశాఖ ఏపియూఎఫ్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు వివిధ ఆర్థిక వనరుల ద్వారా సుమారు రూ. 30 వేల కోట్ల విలువైన పట్టణ మౌలిక సదుపాయాల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పురపాలక శాఖ పథకాలపై నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ, ఇంత భారీ స్థాయిలో చేపట్టనున్న పనుల అమలుకు ఇంజనీరింగ్ విభాగం సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమృత్ 2.0, యూఐడీఎఫ్, ఏఐబీ, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ తదితర పథకాల కింద ఇప్పటికే వేల కోట్ల రూపాయల పనులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ ఎమ్. ప్రభాకర్ రావు మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 20,000 కోట్ల రూపాయల పనులు అర్బన్ ఏరియా మున్సిపాటిల్లో చేసే అవకాశం మనకు లభించిందన్నారు. ఈ పనుల్లో ఏ మాత్రం అశ్రద్ధకు తావులేకుండా పూర్తి సమన్వయంతో క్వాలిటీ గా పనులు చేయాలని ఇంజనీర్లను కోరారు. వర్క్ షాపులో మురుగునీటి పారుదల పథకాలపై పి.ఎల్.వి. కార్తిక్, వర్షపు నీటి కాలువల (స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్) నిర్మాణం, నిర్వహణపై ప్రహ్లాదన్, పనుల నాణ్యత ప్రమాణాలు, పర్యవేక్షణ అంశాలపై అరుణ్ కుమార్, సంస్కరణలు, ప్రోత్సాహకాలపై ఎన్.వి. రావు, రహదారులు, రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై టి. పార్వతీశం, వర్క్ మాడ్యూల్ నిర్వహణపై జి.రవితేజ, ఎన్ఐడిహెచ్ఐ పోర్టల్ వినియోగంపై వి. శ్రీనివాసరావు వర్క్ షాపుకు హాజరైన అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అమృత్ 2.0, ఎస్బీఎమ్ 2.0, యూఐడీఎఫ్, యూసీఎఫ్, ఏపీయూడబ్ల్యూఎస్ఎస్ఎమ్ఐపీ, తదితర పట్టణాభివృద్ధి పథకాల అమలు, నిధుల వినియోగం, ప్రాజెక్టుల పర్యవేక్షణ అంశాలపై అధికారులకు విస్తృత అవగాహన కల్పించారు.

# డిఎస్సీ 2025ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాం

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతాయో నాకు తెలుసని స్పష్టం చేశారు.ఎక్కడా అవినీతికి తావు లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా డిఎస్సీ నిర్వహణ జరుగుతుందన్నారు.డిఎస్సీ 2025 నిర్వహణకు ప్రభుత్వం 240కి పైగా కోర్టు కేసులు దాటుకుని సుమారు 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 16,347 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ప్రక్రియ ప్రారంభించిందని చెప్పారు. అంతేకాకుండా 15వేలకు పైగా టీచర్ పోస్టులు అతి గౌరవంగా వారికి అందించడం జరిగిందన్నారు. ఒకసారి ఆలోచిస్తే డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి అభ్యర్థులు తమ కుటుంబాలకు దూరంగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో కోచింగ్ తీసుకుని మరీ సిద్ధం అవుతారన్నది వాస్తవమని అన్నారు.నెలలు సంవత్సరాల తరబడి శిక్షణ పొంది పరీక్ష వ్రాసి ఎంపికై సగౌరవంగా ఉద్యోగంలో చేరతారన్నది నిజమని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తన చేతుల మీదుగా డిఎస్సీ అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్ లు అందించి దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు.ఒక ఎమోషనల్ బాండింగ్ ఉన్న డిఎస్సీ పై అవాకులు చవాకులు పేలడం దారుణమన్నారు. నిబంధనల మేరకు డిఎస్సీ నిర్వహించి మూడు స్థాయిల్లో గ్రీవెన్స్ నిర్వహించి, గ్రీవెన్స్ లో 34 వేలకు పైగా గ్రీవెన్స్ వస్తే వాటి అన్నింటిని పరిష్కరించి ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా డిఎస్సీ నిర్వహించామన్నారు.అత్యంత పకడ్బందీగా టీసీఎస్ ద్వారా దాదాపు 43వేల ప్రశ్నలను సిద్ధం చేసి మరీ డిఎస్సి నిర్వహించామన్నారు. స్పోర్ట్స్ కోటా కింద 3 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని మంత్రి అనిత తెలిపారు. 3 శాతం రిజర్వేషన్ అంటే 421 పోస్టుల భర్తీ ప్రక్రియను ప్రారంభించారని అయితే కేవలం అర్హులు 382 మందిని మాత్రమే భర్తీ చేయడం జరిగిందన్నారు.ఎంపికైన వారి సర్టిఫికెట్లను పబ్లిక్ డోమైన్‌లో కూడా పెట్టడం జరిగిందని అవసరమైన వారు వాటిని పరిశీలించుకోవచ్చని అన్నారు. స్పోర్ట్స్ కోటా అయినా విద్యార్హతలు మాత్రం తప్పని సరి అని అవి కూడా 15 మంది సభ్యుల బృందం పరిశీలించి మరీ ఎంపిక చేయడం జరిగిందన్నారు.స్పోర్ట్స్ కోటాకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల క్రీడా సర్టిఫికెట్లను ఫెడరేషన్ లు,అసోసియేషన్‌లకు పంపించి వెరిఫై చేసి ఆ తర్వాత హారిజంటల్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. బ్రిడ్జి స్పోర్ట్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు లోబడే ఆథరైజ్డ్‌గా తీసుకోవడం జరిగిందన్నారు. బ్రిడ్జి స్పోర్ట్స్ ను ఏషియన్ గేమ్స్ 2018, 2022లో కూడా నిర్వహించారన్నారు. ఇందులో ఇండియా కు కాంస్య పతకం సైతం వచ్చిందన్నారు.గత ప్రభుత్వం గ్రూప్-1ను అనేక అవకతవకలతో నిర్వహించి అభాసుపాలయిందని అటువంటి సంఘటనలు చంద్రబాబు పాలనలో ఒక్క సంఘటనైనా చూపాలని మంత్రి అనిత డిమాండు చేశారు.


# ఇరాన్ యుద్ధం:అబుదాబి కీలక నిర్ణయం..

ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అబుదాబి ప్రభుత్వం అక్కడి నివాసితులకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. ఇళ్లు, దుకాణాలు, పారిశ్రామిక భవనాల అద్దెలను ప్రస్తుతానికి పెంచొద్దని ఆదేశాలు జారీ చేసింది. ‘అబుదాబి రియల్ ఎస్టేట్ సెంటర్ (ఏడీఆర్ఈసీ) తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని అధికారికంగా ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం ప్రస్తుతం అద్దెకు ఉంటున్న వారి కాంట్రాక్టులను పునరుద్ధరించుకునే సమయంలో అద్దెను అస్సలు పెంచకూడదు. ఒకవేళ పాత వాళ్లు ఖాళీ చేసి వెళ్లినా ఆ స్థానంలోకి వచ్చే కొత్త వాళ్లకు కూడా పాత అద్దెనే వర్తింపజేయాలి. గతంలో ఏడాదికి గరిష్ఠంగా ఐదు శాతం వరకు పెంచుకునేందుకు యజమానులకు ఉన్న అవకాశాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా రద్దు చేసింది. ‘యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్’లో నివసించే ప్రవాస భారతీయులకు ఈ నిర్ణయం పెద్ద ఊరటను ఇచ్చింది. అక్కడ నివసించే విదేశీయుల్లో భారతీయుల సంఖ్యే ఎక్కువ. ప్రతినెలా వచ్చే జీతంలో అద్దెకే పెద్ద మొత్తంలో ఖర్చవుతుంది. ఇప్పుడు అద్దెలు పెరగవు కాబట్టి భారతీయులకు సొమ్ము మిగులుతుంది. చిన్న వ్యాపారులు కూడా తమ ఖర్చులను ముందే ప్లాన్ చేసుకునే అవకాశం దక్కింది. అబుదాబిలో రియల్ ఎస్టేట్ రంగానికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ సమయంలో అద్దెలను నియంత్రించడం వల్ల మార్కెట్లో స్థిరత్వం వస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అద్దెలు విపరీతంగా పెరిగిపోకుండా చూడటంతో పాటు ఇళ్లు మారే ఇబ్బందుల నుంచి ప్రవాస కుటుంబాలకు ఇది రక్షణ కల్పిస్తుంది. ప్రపంచ దేశాల నుంచి వచ్చే ప్రతిభావంతులకు అబుదాబి ఓ సురక్షితమైన వేదికగా మారడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. యుద్ధం వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న సహాయక చర్యల్లో ఈ అద్దెల నియంత్రణ కూడా ఓ భాగం. గతంలో విమాన సర్వీసులు రద్దు కావడం వల్ల విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు హోటళ్లలో వసతి కల్పించి, ఆ ఖర్చులను ప్రభుత్వమే భరించింది. ఈ అద్దెల నియంత్రణ ఎంతకాలం అమల్లో ఉంటుందనే విషయాన్ని అధికారులు ఇంకా వెల్లడించలేదు.

# ప్రజా సేవకుడు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్: టిడిపి నాయకులు

### ఘనంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

గూడూరు( సింధూరదర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా; తెలుగు దేశం పార్టీ యూనిట్ సమావేశాలలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గూడూరు 2వ పట్టణం 4వ క్లస్టర్ 18,15 యూనిట్లు సమావేశాలలో యూనిట్ ఇంచార్జ్ లు అబ్దుల్ రహీమ్, ఇశ్రాయేల్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల పక్షపాతి, ప్రజాసేవకుడైన ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబంతో సంతోషంగా ఉండాలని, రాజకీయంగా ఇంకా ఉన్నత పదవులు పొంది ప్రజాసేవలో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో 4వ క్లస్టర్ కు సంబందించిన క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, యూనిట్ కో ఇంచార్జ్‌లు, బూత్ కన్వీనర్‌లు, బూత్ కో కన్వీనర్‌లు, ఎ.ఎం.సి. డైరెక్టర్, దేవస్థానం మెంబర్లు, వార్డుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారుల ఆత్మవిశ్వాసం “ పీఎం స్వనిది”

### బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ



బద్వేల్ సింధూరదర్శిని: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రారంభమైన పీఎం స్వనిధి (శ్రీయోజన వీధి వ్యాపారులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఆర్థిక బలం అందిస్తోంది. బ్యాంకు గ్యారంటీ లేకుండానే సులభ రుణ సదుపాయం, సమయానికి రుణం చెల్లిస్తే వడ్డీ రాయితీ, డిజిటల్ లావాదేవీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తుంది. చిన్న వ్యాపారుల కలలకు రెక్కలు తొడిగిన పథకం - పీఎం స్వనిధి అని , సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్‌తో మోదీ ప్రభుత్వము సంకల్పం తీసుకొని దేశ ప్రజలకు, దేశ అభిరుద్ది కోసం నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు.

## ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి



గూడూరు (సింధూరదర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా; గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం సునీల్‌కుమార్ జన్మదినం సందర్భంగా బుధవారం జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌కి జన్మదిన శుభా కాంక్షలు తెలిపి, ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ ముఖ్యమంత్రి తనకు జన్మదిన శు భాకాంక్షలు తెలపడం చాలా సంతోషంగా ఉందని, వారు నా పై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## పాడి రైతుల ఆదాయాభివృద్ధే లక్ష్యం

### పశు కేంద్రీకృత పునరుత్పత్తి నిర్వహణ విధానం అమలు


### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే కురుగొండ్ల



కలువాయి (సింధూర దర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా ; వెంకటగిరి నియోజకవర్గం కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పల్లె వీక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన పశు రైతుల అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాడిరైతుల ఆదాయాన్ని పెంచడం, పశువుల ఉత్పాద కతను మెరుగుపరచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'పశు కేంద్రీకృత పునరుత్పత్తి నిర్వహణ విధానంను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా పశువులకు శాస్త్రీయ పద్ధతుల్లో సేవలు అందించి, మెరుగైన పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం, పాలఉత్పత్తి పెంచ డం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని పశుసంవర్ధక రంగంలో మరింత అభివృద్ధి సాధిం చాలని కలెక్టర్ సూచించారు. తొలుత దూడల అందాల పోటీలను కలెక్టర్, ఎమ్మెల్యే తిలకించారు. అందమైన దూడలు గల యజమానులకు బహుమ తులను అందజేశారు. పాడి రైతులకు పశు దాణాను అందించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జేడి రమేష్ నాయక్, డీడీలు సోమయ్య, నాగమణి, శ్రీనివాసులు, పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ పునః ప్రారంభం

### ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో మున్సిపల్ కమిషనర్ నందన్



నెల్లూరు (సింధూరదర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక కొండాయపాలెం గేట్ కూడలి లోని అంబేద్కర్ భవన్ పునః ప్రారంభం కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి బుధవారం పాల్గొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో ఆధునిక వసతులతో నవీనీకరించిన అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి కమిషనర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్‌ను ఎమ్మెల్యే, అంబేద్కర్ భవన్ నిర్వాహకులు, దళిత సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### కోటా సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

గూడూరు( సింధూర దర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా; చిల్లకూరు మండల పరిధిలోని తమ్మిన పట్టణం గ్రామంలో బుధవారం టిడిపి నాయకులు కోటా సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలను భారీ కేక్‌కట్ చేసి, బాణాసంచా పేల్చి, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులతో వైభవంగా సంబరాలు జరుపుకున్నారు.









# ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి

### పల్లె వీక్షణ అర్జీలను 30 రోజుల్లో పరిష్కరిస్తాం - రెవెన్యూ సమస్యల పరిష్కారానికి స్పెషల్ టీం

### భూ అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం... కఠినంగా శిక్షిస్తాం - ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తే జైలుకే

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల - కుల్లూరులో కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పర్యటన




కలువాయి (సింధూరదర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా; జిల్లాలో వినూత్నంగా నిర్వహిస్తున్న పల్లె వీక్షణ కార్యక్రమంలో ప్రజల అందిస్తున్న అర్జీలను 30 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు చేపట్టామని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో కలిసి కలెక్టర్ పల్లె వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కుల్లూరు పంచాయతీ పరిధిలోని రాజుపాలెం వద్ద ఉపాధి హామీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. సమీపంలో ఉన్న మామిడి తోటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కుల్లూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మమేకమై వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. మంచినీటి నాణ్యతను పరిశీలించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

**గ్రామస్తులతో ముఖాముఖి... అర్జీల స్వీకరణ**

జిల్లాస్థాయి అధికారులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి పలు అర్జీలు స్వీకరించారు. అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు తెలిపిన ప్రతి సమస్యను క్షుణ్ణంగా ఆలకించిన కలెక్టర్, ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

**అభివృద్ధి సంక్షేమం ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మీడియాతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నూటికి నూరు శాతం సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులందరికీ అందేలా పర్యవేక్షించడమే "పల్లె వీక్షణ" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకుని, ఎక్కడైనా లోపాలు ఉంటే చక్కదిద్దేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ గ్రామంలో రైతులు ప్రధానంగా రెవెన్యూ భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, దొంగ పట్టాలు సృష్టించడం, ఎస్సీ ఎస్టీల భూములను ఆక్రమించడం, రీ సర్వే సమస్యలపై ఎక్కువగా ప్రజలు అర్జీలు అందించారని కలెక్టర్ వివరించారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల పరిధిలో పల్లె వీక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. పల్లె వీక్షణ కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను నెల రోజుల్లో పై పరిష్కరించేలా చర్యలు చేపట్టామని, ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేస్తున్నామని చెప్పారు. ప్రధానంగా ఈ కార్యక్రమంలో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటుచేసి ఆ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. భూ అక్రమాలకు పాల్పడినా, దొంగ పట్టాలు సృష్టించి నిజమైన లబ్ధిదారులు మోసం చేసినా అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. రాజుపాలెం గ్రామంలో ఒక ఛాంపియన్ ఫార్మర్ ఇతర రైతులకు ఆదర్శంగా కవర్ మ్యాంగో ప్రయోగం చేసి మంచి దిగుబడి లాభాలు సాధించాడని, ఆదర్శంగా తీసుకుని మరికొంత మంది రైతులు ఈ విధానాన్ని ఆచరించాలని కలెక్టర్ సూచించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించే సరికొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కుల్లూరు పంచాయతీ పరిధిలో గత రెండేళ్లలో రూ.6.80 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పల్లె వీక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. తన నియోజకవర్గ పరిధిలో మూడు మండలాల్లో పల్లె వీక్షణ కార్యక్రమం చాలా బాగా జరిగిందని, ఇదేవిధంగా తిరుపతి జిల్లా పరిధిలోని తన నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టేలా అక్కడి కలెక్టర్ ను కూడా కోరనున్నట్లు చెప్పారు. అనంతరం కలువాయి మండలంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా రుణాలను అందజేశారు. వికలాంగులకు నివేశ స్థల పట్టాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ మహబూబ్ బాషా, ఆర్డీఓ పావని, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డీపీఓ వసుమతి, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డీఎం అండ్ హెచ్‌వో సుజాత, ఇరిగేషన్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈలు దేశ్ నాయక్, రాఘవేంద్రన్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను ఆక్రమించకుండా నిరంతరం పర్యవేక్షించాలి

### మున్సిపల్ కమిషనర్ వై ఓ.నందన్



నెల్లూరు (సింధూర దర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 19వ డివిజన్ మినీ బైపాస్ టిడిపి కార్యాలయం సమీప ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మించిన డ్రైను కాలువలలో మురుగు నీటి పారుదల నిర్వహణ తీరును కమిషనర్ పరిశీలించి, మరింత మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు అధికారులకు వివిధ సూచనలను జారీ చేశారు. మినీ బైపాస్ ప్రాంతంలో చేపల విక్రయదారులు పరిధిని దాటి రోడ్లను ఆక్రమిం చకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు కమిషనర్ సూచించారు. చేపల విక్రయదారులు నిర్దేశించిన రోడ్డు మార్జిన్ పరిధిలోనే విక్రయాలు జరుపుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా స్వచ్ఛందంగా దుకాణాలను వెనక్కి తగ్గించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం డి.ఈ ప్రసాద్, ఏ.ఈ ఫాజిల్, టౌన్ ప్లానింగ్ విభాగం సర్వేయర్ కామేశ్వరరావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారికి సంకటహర గణపతి వ్రతం

కాణిపాకం (సింధూరదర్శిని) 3 జూన్ చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు బుధవారం సంకటహర చతుర్థి సందర్భంగా వైభవంగా శ్రీ స్వామివారి సంకటహర గణపతి వ్రతం ఉదయం మరియు సాయంత్రం 4బ్యాచుల్లో ఈ వ్రతంని నిర్వ హించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం డీఈఓ సాగర్ బాబు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, రవి, అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.





## అట్టహాసంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గూడూరు (సింధూరదర్శిని)3 జూన్ నెల్లూరు జిల్లా; చిల్లకూరు మండల కేంద్రంలోని జ్యోతి వే బ్రిడ్జి వద్ద ఉన్న పార్టీ కార్యాలయ ఆవరణలో బుధవారం గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులతో కలిసి కేక్ ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజల మనిషి శాసనసభ్యులు డా. పాశం సునీల్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నెలటూరు చిరంజీవి, స్టేట్ లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి, చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండ రామచంద్ర రెడ్డి,పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి,సిఏ రామచంద్ర రావు,చిట్టెటి నారాయణ,కోట సతీష్ యాదవ్,జానకిరామిరెడ్డి,గిద్దలూరు సుమలత, కీరవాణి, మునిశేఖర్‌గౌడ్, ఇరగరాజు ఏడుకొండలు, పచ్చ వెంకటేశ్వర్లు నాయుడు, సాయి బాబ పాల్గొన్నారు.



# స్థానిక సమరానికి సై..

## దొంగ ఓట్లకు చెక్ పెట్టండి

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు**

**మహిళలకు 33% రిజర్వేషన్ తెచ్చిన చారిత్రాత్మక మహానాడు**

**ఐటీడీపీ, క్లస్టర్ ఇన్‌ఛార్జీలకు ధన్యవాదాలు**

**కోవూరు కిసాన్ సెజ్‌లోకి రూ.13వేలకోట్ల విలువైన పరిశ్రమలు**

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకు రూ.లక్ష కోట్లతో బీపీసీఎల్ సంస్థ**

బుచ్చిరెడ్డిపాలెం(సింధూరదర్శిని)3 జూన్ నెల్లూరు జిల్లా; మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం 'మహానాడు విజయో త్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, ఐటీడీపీ సభ్యులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమా వేశంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహానాడును విజయ వంతం చేయడంలో అహర్నిశలు శ్రమించిన నాయకు లను, కార్యకర్తలను చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తాను స్వయంగా అందుబాటులో లేకపోయినా, తన కోసం కార్యకర్తలంతా రెండు రోజుల పాటు ఎంతో కష్టపడి పనిచేశారని కొనియాడారు. రాష్ట్రం మొత్తంలోనే ఆన్‌లైన్ మహానాడు నిర్వహణలో కోవూరు నియోజకవర్గాన్ని ఉత్తమన స్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు, అవమానాలు పడ్డారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనాయకుడు, మంత్రి నారా లోకేష్ బాబు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక జరుగుతున్న మొదటి మహానాడును నెల్లూరు జిల్లాలో కోవూరులో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ వేడుకలను భారీ ఎత్తున చేయాలని నాయకులు, కార్యకర్తలు ఉత్సాహ పడ్డారు. కానీ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ప్రధాని మోదీ పిలుపు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించారు. వర్చువల్ మహానాడును ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తమ ఇంట్లో పెళ్లిలాగా, ఒక పండుగలాగా భావించి కష్టపడి పనిచేశారన్నారు. ముఖ్యంగా ఐటీడీపీ సభ్యులు, నియోజకవర్గంలోని 11 క్లస్టర్ల ఇన్‌ఛార్జీలు, నాయకులు అద్భుతంగా పనిచేశారని ప్రశంసించారు. లోకేష్ బాబు నేతృత్వంలో ఈ మహానాడులో 'స్త్రీ శక్తి' థీమ్‌తో మహిళలకు ప్రత్యేకంగా 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టారని, ఇది చరిత్రలో నిలిచిపోయే మొట్టమొదటి మహానాడు అని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మహిళలను అందరూ ప్రోత్సహించాలన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజమైన మహిళా పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. గత 60ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, అసలు 33 శాతం మహిళా రిజర్వేషన్ అధికారికంగా లేని నాడే కోవూరు నియోజకవర్గంలో ఒక మహిళను నమ్మి సీటు ఇచ్చి, కార్యకర్తలంతా తోడుగా నిలిచి 54 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించేలా చేసినందుకు సీఎం చంద్రబాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

**24 నెలల పాలనలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో (రెండేళ్లలో) చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తూ 'సూపర్ సిక్స్'ను సూపర్ హిట్ చేసుకున్నామని ఎమ్మెల్యే వివరించారు. మెగా డీఎస్సీ చెప్పిన విధంగానే మెగా డీఎస్సీ ద్వారా నిజాయితీగా 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, అలాగే పోలీసు ఉద్యోగాలను కూడా భర్తీ చేశామన్నారు.ల్యాండ్ యాక్ట్ రద్దు: డెల్టా ప్రాంతమైన మన కోవూరుకు ఎంతో ఉపయోగపడేలా వివాదాస్పద ల్యాండ్ యాక్ట్‌ను రద్దు చేసి, రైతులకు కొత్త పట్టాదారు పాస్ బుక్కులను అందజేశామన్నారు.

తల్లికి వందనం : కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంతమందికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నామని స్పష్టం చేశారు.సంక్షేమ పథకాలు: స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అవ్వాతాతలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన వారికి రూ. 15 వేల పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు.

**రైతు, ఆక్వా, మత్స్యకార భరోసా:**

మత్స్యకారులకు భరోసా ఇవ్వడంతో పాటు, గత ప్రభుత్వం అక్వా రైతులకు పెంచిన విద్యుత్ ఛార్జీలను మన ప్రభుత్వం తగ్గించి ఇచ్చిందన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు రూ. 20 వేలు ఇవ్వడమే కాకుండా, సకాలంలో ఎరువులు అందజేస్తున్నామ న్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి కేవలం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ఘనత మన ప్రభుత్వానిదేనన్నారు.

**కోవూరుకు భారీగా పరిశ్రమలు**

సీఎం చంద్రబాబు ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారని చెప్పారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో చెప్పిన విధంగానే కేవలం 24 నెలల్లో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చారని, యువత అంతా ప్రభుత్వా నికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు సారథ్యంలో, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ఆధ్వర్యంలో రూ.లక్ష కోట్లతో బీపీసీఎల్ కంపెనీ రాబోతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. అంతేకాకుండా, మహానాడు ప్రకటించి ముగిసేలోపే మన కోవూరు నియోజకవర్గంలోని కిసాన్ సెజ్ లో రూ.6 వేల కోట్లతో టాటా కంపెనీతో పాటు అమెరికన్ మల్టినేషనల్ కంపెనీ ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్ కలిపి మొత్తం రూ.13 వేల కోట్ల పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. రాబోయే రోజుల్లో యువతకు అండగా ఉంటూ 'ఇంటికో ఉద్యోగం', 'ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్' (వ్యాపారవేత్త) అందించ డమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పొదుపు మహిళలు కూడా దీనివల్ల ఎంతో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కార్యకర్తే అధినేత తాము ఒకవేళ భౌతికంగా మహానాడు సభ పెట్టి ఉంటే 5 లక్షల మందితో చేసేవాళ్లమని, కానీ ఆన్‌లైన్‌లో జరిగిన ఈ మహానాడుకు ప్రభుత్వంపై ఉన్న ఇష్టంతో మొదటి రోజు సుమారు 8లక్షల మంది, రెండో రోజు ఏకంగా 17 లక్షల మంది వీక్షించారని ఎమ్మెల్యే తెలిపారు. దీన్ని బట్టే తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట ఏంటో, కార్యకర్తల బలం ఏంటో అర్థమవుతుందన్నారు. పార్టీ తీసుకొచ్చిన 'కార్యకర్తే అధినేత' అనే నినాదం ఎంత నిజమో ఇది నిరూపించిందన్నారు. మన మంచి ప్రభుత్వాన్ని ప్రజలంతా గుర్తుపెట్టుకోవాలని, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నాయకులు చేస్తున్న కుట్రలను మనమంతా ఏకతాటిపై ఉండి తిప్పికొట్టాలని ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు.

**స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కండి**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరా నికి తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా సర్వసన్నద్ధంగా ఉన్నాయని, పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని కొవూరు శాసనసభ్యులు ప్రశాంతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొవూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం 324 పోలింగ్ స్టేషన్ల పరిధిలో నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత బాధ్యతతో, అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తన ప్రసంగంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**దొంగ ఓట్లకు చెక్ పెట్టడమే ఏజెంట్ల ప్రధాన లక్ష్యం**

ప్రతిపక్షాలు చేసే అక్రమాలు, కుతంత్రాలు మనకు కొత్తేమీ కాదని, అందుకే ఓటర్ల జాబితాపై పూర్తి స్పష్టతతో ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బూత్ పరిధిలో నివసించని వారి పేర్లు, మరణించిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి రెండు ప్రాంతాల్లో ఉన్న ఓట్లను నిశితంగా పరిశీలించాలన్నారు. నకిలీ ఓట్లు లేదా తప్పుడు అడ్రస్‌లతో నమోదైన ఓట్లు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్ఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించాలని ఆదేశించారు.100% ఓటర్ల జాబితా వెరిఫికేషన్'డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్' ప్రచురణ అనంతరం, ప్రతి తన పరిధిలోని ఓటర్ల జాబితాను వంద శాతం స్వయంగా వెరిఫికేషన్ చేయాలని స్పష్టం చేశారు. మన నియోజకవర్గ పరిధిలో అర్హుడైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదని తేల్చి చెప్పారు.

**ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన**

కార్యాలయాలకే పరిమితం కాకుండా, ప్రతి గడపకూ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను ఓటర్ లిస్ట్‌తో సరిపోల్చి ధృవీకరించుకోవాలని, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్ళిపోయిన వారి పేర్లు ఇంకా జాబితాలో ఉంటే వాటిని గుర్తించి అధికారులకు నివేదించాలని సూచించారు.

**సమావేశాలకు హాజరు తప్పనిసరి**

బీఎల్ఓలు నిర్వహించే ప్రతి సమావేశానికి పార్టీలు తప్పనిసరిగా హాజరై పూర్తి సమాచారం తెలుసుకోవాలని, పార్టీ నిర్దేశించే ప్రతి కార్యక్రమంలోనూ ప్రతి ఏజెంట్ క్రియాశీలకంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తలకు అండగా నాయకత్వం**

పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు నిరంతరం బీఎల్ఏలతో సమన్వయం చేసుకుంటూ వారికి కొండంత అండగా నిలబడాలన్నారు. అలాగే 'మై టీడీపీ' యాప్ ప్రతినిధులు,సోషల్ మీడియాసభ్యులు క్షేత్రస్థాయిలో అత్యంత యాక్టివ్‌గా ఉంటూ సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. ఈనెల 9న 324మందితో ప్రత్యేక వర్క్‌షాప్ నియోజకవర్గంలోని 324మంది బూత్ ఏజెంట్లకు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన, శిక్షణ కల్పించేందుకు ఈనెల 9న ఒక ప్రత్యేకవర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈరోజు సన్నాహక సమావేశానికి వచ్చినట్లే, ఆ వర్క్‌షాప్‌నకు కూడా ఏజెంట్లందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, ఐటీడీపీ సభ్యులు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సోమిశెట్టి చెంచురామయ్య ఆధ్వర్యంలో**

**కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం**




గూడూరు( సింధూరదర్శిని) 3 జూన్ నెల్లూరుజిల్లా; గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్యులు ఏ.ఎం.సి వైస్ చైర్మన్ సోమిశెట్టి చెంచు రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.అనంతరం భారీ అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచు రామయ్య మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల అభివృద్ధి కొరకు పనిచేస్తున్న ప్రజల ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు అన్నారు.భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతపదవులు అలంకరించాలని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి సాయి కృష్ణ, వల్లంకొండ వెంకట సుబ్బయ్య, వల్లంకొండ సతీష్, వల్లంకొండ సురేష్, కొండాభాస్కర్, తాలంకి సురేష్ రామారావు, సొల్లేటి ప్రసాద్, వాయుగుండ్ల సుధాకర్, గాదం శెట్టి రత్తయ్య, జోగిపర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విదేశాలకు వెళ్లే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలి

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు**



తిరుపతి (సింధూర దర్శిని) 3 జూన్ తిరుపతి జిల్లా ; కువైట్‌లో చిక్కుకున్న బాధిత మహిళను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సురక్షితంగా స్వదేశానికి జిల్లా యంత్రాంగం రప్పించింది. సోషియల్ మీడియా ద్వారా బాదిత మహిళ చేసిన విజ్ఞప్తి పై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ యస్. వేంకటేశ్వర్, జిల్లా యస్పీ యల్. సుబ్బారాయుడు తిరుపతి జిల్లా అదనపు యస్పీ అడ్మిషన్ వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుఏర్పాటు చేశారు. కువైట్‌కి పంపిన ఏజెంట్ ని వెంటనే గుర్తించి, ఎప్పటికీ అప్పుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని బాధిత మహిళను సురక్షితంగా జిల్లా యంత్రాంగం తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి మరియు జిల్లా యంత్రాంగానికి బాధిత మహిళ ధన్యవాదాలు తెలియజేశారు. విదేశాలకు వెళ్లే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని మహిళలకు అధికారులు తెలియజేశారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన భాగ్యవతి అనే మహిళ ఉపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లి అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏజెంట్ చెప్పిన ఉద్యోగం కాకుండా ఇతర పనులు చేయించడంతో ఆమె తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు అని అన్నారు.

## గణపయ్యను దర్శించుకున్న పూతలపట్టు ఎమ్మెల్యే



కాణిపాకం( సింధూరదర్శిని) 3 జూన్ చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణరథంపై ఊరేగిన గణనాథుడు

కాణిపాకం( సింధూర దర్శిని) 3 జూన్ చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం నందు బుధవారం సంకటహర చతుర్థి సందర్భంగా సాయంత్రం స్వామివారిని ఆలయ మాడవీధుల్లో వైభవంగా స్వర్ణ (బంగారు) రథం పై ఊరేగింపు నిర్వహించడం



జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, ట్రస్ట్ బోర్డు సభ్యురాలు వసంత, ఐరాల జడ్పిటిసి సుచరిత, స్థానిక ఉభయ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో సామూహిక శ్రీమంతాలు

గూడూరు (సింధూర దర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండలం కడివేడు పంచాయతీ పరిధిలోని నేదురు మల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో నమోదైన ఇద్దరు మహిళలు గర్భవతులై ఉన్నందున వారిని గుర్తించి వారికి ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ




కార్యదర్శి ఎం. విజయలక్ష్మి అంగన్వాడీ కేంద్రం సిబ్బంది గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఇద్దరు మహిళలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు.గర్భవతులైన ఇద్దరు మహిళలకు చీరలు పసుపు కుంకుమ గాజులు తో వారికి శ్రీమంతం నిర్వహించారు. అనంతరం వేసవిలో వడగాల్పులు తగలకుండా వారికి ఉపశమనం కలిగించే నిమిత్తం హోమియో మందులను కూడా కాలనీవాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడి సిబ్బంది భారతమ్మ ,గర్భవతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కుమార్తె పెళ్లికి విజయ్‌ను ఆహ్వానించిన ఖుష్బూ.. భావోద్వేగ పోస్ట్!

**ఖుష్బూ చిన్న కూతురు అవంతిక పెళ్లి**

**పెళ్లికి విజయ్ ను ఆహ్వానించిన ఖుష్బూ**

**ఎప్పటిలాగే చిరునవ్వుతో పలకరించారంటూ ఖుష్బూ ఆనందం**

తమిళనాడు రాజకీయ, సినీవర్గాల్లో ఒక ఆసక్తికరమైన భేటీ చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి ఖుష్బూ సుందర్.. తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. తన చిన్న కుమార్తె అవంతిక వివాహ వేడుకకు సంబంధించిన లగ్న పత్రికను విజయ్‌కు ఖుష్బూ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తన భర్త, కుమార్తెలతో కలిసి ముఖ్యమంత్రితో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ ఆమె ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "ఈ రోజు మా కుటుంబానికి ఎంతో ప్రత్యేకమైన రోజు. మా సోదరుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ఆయన నివాసంలో కలిసి మా చిన్న కుమార్తె అవంతిక, శ్రవణ్ శ్రీనివాసన్ ల వివాహానికి సాదరంగా ఆహ్వానించాం. విజయ్‌ను కలవడం ఎప్పుడూ అమితమైన ఆనందాన్ని ఇస్తుంది. ముఖ్యంగా నా కుమార్తెలు ఆయనను కలవడంతో ఎంతో థ్రిల్ అయ్యారు. ఆయనతో గడిపిన ప్రతి క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించారు. తన బిజీ షెడ్యూల్‌లోనూ మాకు సమయం కేటాయించి, ఎంతో ప్రేమ, ఆప్యాయతలతో మమ్మల్ని స్వాగతించారు. ఎప్పటిలాగే తనదైన చిరునవ్వుతో పలకరించారు. ఆయన మా కుటుంబానికి అందించిన దీవెనలు, ప్రేమ ఎంతో అమూల్యమైనవి. ఆయనకు నా ప్రత్యేక కృతజ్ఞతలు" అని ఖుష్బూ పేర్కొన్నారు. మరోవైపు, అవంతిక త్వరలోనే 'ఆరంభం' అనే చిత్రంతో మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా నటిగా అరంగేట్రం చేయబోతున్నారు. ఇక వీరి పెద్ద కుమార్తె ఆనందిత సినీ నిర్మాతగా తన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు.

## మిస్టరీగా మారిన ఎంబీఏ విద్యార్థిని మిస్సింగ్ కేసు!

**ఉత్తరాఖండ్‌లో ట్రెకింగ్‌కు వెళ్లిన ఎంబీఏ విద్యార్థిని అదృశ్యం**

**మే 29 నుంచి కనిపించకుండా పోయిన బబితా పాండే**

**యువతితో పాటు వెళ్లిన ఇద్దరు స్నేహితులను విచారిస్తున్న పోలీసులు**

**ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కొనసాగుతున్న భారీ గాలింపు చర్యలు**

**క్యాంప్‌సైట్ సమీపంలోని సరస్సుపై దృష్టి సారించిన సహాయక బృందాలు**



ఉత్తరాఖండ్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఓ ఎంబీఏ విద్యార్థిని అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నైనిటాల్ జిల్లాకు చెందిన బబితా పాండే (24) మే 29 నుంచి కనిపించకుండా పోయింది. ఉత్తరకాశీలోని దయ్యార్ బుగ్యాల్ ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఆమె, గోయి బేస్ క్యాంప్ వద్ద అదృశ్యమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ఆమెతో పాటు వెళ్లిన ఇద్దరు స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, బబితా పాండే తన స్నేహితులైన హర్మన్ పాల్ సింగ్ (23), హర్మన్‌ప్రీత్ సింగ్ (23) లతో కలిసి మే 25న ట్రెక్కింగ్‌కు బయలుదేరింది. డెహ్రాడూన్, హర్సిల్ సందర్శన అనంతరం మే 28న రైతల్ గ్రామానికి చేరుకున్నారు. మే 29న దయ్యార్ బుగ్యాల్ ట్రెక్కింగ్ కోసం గోయి బేస్ క్యాంప్‌కు వెళ్లగా, అక్కడి నుంచే బబితా కనిపించకుండా పోయింది. రైతల్ గ్రామంలోని సీసీటీవీ ఫుటేజ్‌లో ఆమె చివరిసారిగా తన స్నేహితులతో కనిపించింది. బబితా అదృశ్యంపై మే 31న మానేరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి నుంచి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, అటవీ శాఖ అధికారులు డ్రోన్లు, డాగ్ స్క్వాడ్‌లతో అడవులు, లోయల్లో విస్తృతంగా గాలించారు. దాదాపు ఆరు రోజులుగా గాలిస్తున్నా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో తాజాగా అధికారులు క్యాంప్‌సైట్‌కు సమీపంలో ఉన్న ఓ సరస్సుపై దృష్టి సారించారు. ప్రత్యేక పరికరాలతో కూడిన ఆరుగురు సభ్యుల బృందం సరస్సులో గాలింపు చర్యలు ముమ్మరం చేసింది. ట్రెకింగ్ రిజిస్ట్రేషన్‌లో కూడా కొన్ని అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తుండటంతో పోలీసులు ఆ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ప్రారంభం

బ్రహ్మంగారిమఠం ( సింధూరదర్శిని): మండల పరిధిలోని అర్హులైన పేద, చిన్న మరియు సన్నకారు రైతులు తమ భూముల్లో పండ్ల తోటల పెంపకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2026-27 సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇందుకు అర్హులైన రైతులు డ్రైల్యాండ్ హార్టికల్చర్ లేదా ఈజీఎస్, ఎంఐపి పథకాల క్రింద మామిడి, జామ, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ దరఖాస్తుతో పాటు పాస్‌బుక్ నకలు, 1బి, చిన్న/సన్నకారు రైతు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జాబ్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, భూమి ఫోటోలు, సాయిల్ టెస్టింగ్ కార్డు మరియు ఇతర సంబంధిత పత్రాలను జతపరచాలి అన్నారు.రైతులు సమీప గ్రామ సచివాలయం, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లేదా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ఫారాలను పొందవచ్చు అని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన కోరారు.

## పొట్ట చుట్టూ కొవ్వుకు చెక్ పెట్టే సులువైన మార్గం!

**భోజనం తర్వాత నడక కొవ్వును తగ్గిస్తుందని పరిశోధనల్లో వెల్లడి- రక్తంలో గ్లూకోజ్ పెరగకుండా అదుపు చేస్తుందని విశ్లేషణ**

**జీర్ణక్రియ వేగవంతమై కడుపు ఉబ్బరం తగ్గుతుందని నిపుణుల వివరణ**

**చక్కెర స్థాయులు పెరగకుండా నియంత్రణలో ఉంటాయని వెల్లడి - శరీరంలో రక్తప్రసరణ బాగా మెరుగవుతుందని తేలిన వైనం**



శరీరంలో మిగతా భాగాల కంటే పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వును కరిగించడం చాలా కష్టం. భారతీయుల్లో అధిక శాతం మందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్యల్లో ఇదొకటి. ఇది ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల ముప్పును పెంచుతుంది. అయితే ఎలాంటి ఖర్చు, పరికరాలు లేకుండా కేవలం ఒక చిన్న అలవాటు ద్వారా సమస్య నుంచి సులభంగా బయటపడొచ్చని సైన్స్ చెబుతోంది. ప్రతిరోజూ భోజనం చేసిన తర్వాత కేవలం 10 నిమిషాలు నడవడం వల్ల ఈ కొవ్వును నియంత్రించొచ్చని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

**గ్లూకోజ్ స్థాయుల నియంత్రణ**

భోజనం చేసిన వెంటనే సాధారణ వేగంతో నడవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయులు ఒకేసారి పెరగకుండా అదుపులో ఉంటాయని 'సైంటిఫిక్ రిపోర్ట్స్' పరిశోధనలో తేలింది. మనం తిన్న ఆహారం జీర్ణమయ్యాక విడుదలయ్యే గ్లూకోజ్ పొట్ట చుట్టూ కొవ్వుగా మారకుండా చూసుకోవడంలో ఈ నడక కీలక పాత్ర పోషిస్తుంది. నడవడం వల్ల శరీర జీవక్రియలు మెరుగవుతాయి. క్యాలరీలు కరుగుతాయి. అలాగే ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగి కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుపడి గ్యాస్ దూరం**

తిన్న వెంటనే నడవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు వేగవంతం అవుతుంది. ఆహారం తిన్న తర్వాత చాలా మందిని వేధించే ప్రధాన సమస్య కడుపు ఉబ్బరం, గ్యాస్. నడక ఒక సులువైన శారీరక శ్రమలా పనిచేసి కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. భోజనం ముగించిన 10 నిమిషాల తర్వాత నడక ప్రారంభించడం వల్ల తిన్న ఆహారం జీర్ణవ్యవస్థలోకి సజావుగా కదులుతుంది. దీనివల్ల పోషకాలు శరీరానికి బాగా వంటబడతాయి.

**మెరుగైన గుండె ఆరోగ్యం**

భోజనం తర్వాత నడిచే చిన్నపాటి నడక శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుందని 'బీఎమ్‌సీ కార్డియోవాస్కులర్ డిజార్డర్స్' జర్నల్ పేర్కొంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా పొట్ట కొవ్వుకు కారణమయ్యే మెటబాలిక్ వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయులు అకస్మాత్తుగా పెరగకుండా నియంత్రించే ఈ అలవాటు ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఒక సంజీవనిలా పనిచేస్తుంది.

## విమాన ప్రయాణికులకు ఊరట.. రూ.10,000 కోట్లతో ఇంధన నిధి!

**పశ్చిమాసియా సంక్షోభంతో పెరిగిన విమాన ఇంధన ధరలు - ప్రయాణికులకు పెరిగిన టికెట్ల ధరల రూపంలో భారం**

**దీంతో 'ఇంధన ధరల స్థిరీకరణ నిధి' ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం**

**వడ్డీ లేకుండా చమురు సంస్థలకు ఆర్థిక సాయం - చమురు ధరలు తగ్గినప్పుడు రికవరీ**



పశ్చిమాసియా సంక్షోభం కారణంగా విమాన ఇంధన ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన రంగాన్ని, ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 'విమాన ఇంధన ధరల స్థిరీకరణ నిధి' ఏర్పాటుకు ఆమోదం లభించింది. ఇందుకోసం రూ.10,000కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

**చమురు సంస్థలకు వడ్డీ లేని అడ్వాన్స్**

అంతర్జాతీయ మార్కెట్లో విమాన ఇంధనం ధరలు పెరిగినప్పుడు ఆ భారం విమానయాన సంస్థలపై పడకుండా చమురు మార్కెటింగ్ సంస్థలకు ప్రభుత్వం ఈ నిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తుంది. ఇది వడ్డీ లేని అడ్వాన్స్ రూపంలో అందుతుంది. దీనివల్ల ఇంధన ధరలు పెరిగినా చమురు సంస్థలు విమానయాన సంస్థలకు స్థిరమైన ధరలకే ఇంధనాన్ని సరఫరా చేయడానికి వీలవుతుంది.

**ధరలు తగ్గినప్పుడు రికవరీ**

ఈ ఇంధన నిధి కోసం ఓ ప్రత్యేకమైన రికవరీ విధానాన్ని రూపొందించారు. అంతర్జాతీయ మార్కెట్లో విమాన ఇంధన ధరలు తగ్గినప్పుడు, ఆ మొత్తాన్ని చమురు సంస్థల నుంచి ప్రభుత్వం తిరిగి వసూలు చేస్తుంది. ఆ సొమ్మును 'కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా'కు జమ చేస్తారు. ఇలా నిధులు పూర్తిగా వసూలయ్యే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

**ప్రయాణికులకు పెద్ద ఊరట**

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా విమాన ఇంధనం ధర 2026 మార్చిలో లీటరు రూ.60.50 ఉండగా మే నాటికి ఏకంగా రూ.142కు పెరిగింది. విమానయాన సంస్థల మొత్తం నిర్వహణ ఖర్చులలో ఇంధనానికే 40 నుంచి 60 శాతం వరకు ఖర్చవుతుంది.

పాకిస్థాన్ గగనతలం మూతపడటంతో విమానాలు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఈ కొత్త నిధి వల్ల ఇంధన ధరలు అదుపులో ఉండి ప్రయాణికులపై టికెట్ ధరల భారం పడకుండా ఉంటుంది.

**మూడేళ్లపాటు ప్రత్యేక ఒప్పందం**

ఈ పథకం కింద విమానయాన సంస్థలు, చమురు సంస్థల మధ్య ఓ అవగాహన ఒప్పందం కుదురుతుంది. దీని ప్రకారం విమానయాన సంస్థలు రాబోయే 36 నెలల పాటు కేవలం ఈ చమురు సంస్థల నుంచే ఇంధనాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల దేశంలోని టైర్-2, టైర్-3 నగరాలకు విమాన సర్వీసులు నిరంతరాయంగా కొనసాగుతాయి. అలాగే విమానయాన రంగంపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలకు రక్షణ లభిస్తుంది.

## కువైట్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడి.. నిలిచిపోయిన విమాన సర్వీసులు

**కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణుల దాడి- టెర్మినల్ 1 ధ్వంసం, పలువురికి గాయాలు**

**విమాన సర్వీసులు నిరవధికంగా రద్దు, విమానాల దారి మళ్లింపు - గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత, బలగాల అప్రమత్తత**



గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో భీకర దాడికి పాల్పడింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో ఎయిర్‌పోర్ట్‌లోని ఒక ప్యాసింజర్ టెర్మినల్ తీవ్రంగా దెబ్బతింది. ఎయిర్‌పోర్ట్‌లోని టీ1 ప్యాసింజర్ భవనంపై ఇరాన్‌కు చెందిన డ్రోన్లు దాడి చేశాయి. విమానాశ్రయ భవనానికి భారీగా నష్టం వాటిల్లినట్లు కువైట్ ప్రభుత్వం వెల్లడించింది. దాడి నేపథ్యంలో అధికారులు విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేసి, అన్ని విమాన సర్వీసులను నిలిపివేశారు. ఈ దాడిని కువైట్ రక్షణ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి, బ్రిగేడియర్ జనరల్ సౌద్ అబ్దుల్‌అజీజ్ అల్-ఒతైబీ మాట్లాడుతూ, "ఇది ఇరాన్ చేసిన నేరపూరిత దురాక్రమణ. శత్రు డ్రోన్లు నేరుగా ప్రయాణికుల భవనాన్ని లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడి వల్ల భవనానికి తీవ్ర నష్టం కలగడంతో పాటు పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నాం" అని తెలిపారు.

పరిస్థితిని భద్రతా దళాలు నిశితంగా గమనిస్తున్నాయని, ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోవడానికి పూర్తి సన్నద్ధతతో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ దాడుల్లో తమ సైనికులకు ఎలాంటి నష్టం జరగలేదని ఇరాన్ స్పష్టం చేసింది. దాడి సమయంలో కువైట్, బహ్రెయిన్ దళాలు కూడా తమ రక్షణ వ్యవస్థలను యాక్టివేట్ చేశాయి. ఫిబ్రవరిలో మొదలైన ఘర్షణల తర్వాత, ఇటీవలే కువైట్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. తాజా దాడితో గల్ఫ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు రాజుకున్నాయి. కువైట్ అధికారులు సైనిక బలగాలను హై అలర్ట్‌లో ఉంచారు. అంతర్జాతీయ విమానయాన సంస్థలు తమ సర్వీసుల మార్గాలను మళ్లిస్తున్నాయి.

# కోడిగుడ్డుతో కొలెస్ట్రాల్ భయం అక్కర్లేదు... హాయిగా లాగించేయండి: ఇది నిపుణుల మాట

జూన్ 3న జాతీయ గుడ్ల దినోత్సవం – పోషకాల గనిగా గుడ్లను గుర్తించిన నిపుణులు

మెదడు, కంటి ఆరోగ్యానికి గుడ్లు ఎంతో మేలు – సంపూర్ణ ప్రోటీన్‌కు చవకైన మార్గం గుడ్డు

గుండె ఆరోగ్యానికి గుడ్లు సురక్షితం అంటున్న నివేదికలు



ప్రతి ఏటా జూన్ 3న జరుపుకునే 'నేషనల్ ఎగ్ డే' సందర్భంగా, గుడ్డు యొక్క ప్రాముఖ్యత, దాని పోషక విలువలపై విస్తృత చర్చ జరుగుతోంది. చవకైన, పోషకాలు అధికంగా ఉండే ప్రోటీన్ ఆహారాలపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి వేడుకలకు ప్రాధాన్యత ఏర్పడింది. గుడ్డును ప్రకృతి సిద్ధమైన సంపూర్ణ ఆహారంగా పరిగణిస్తారు. ఒక పెద్ద గుడ్డులో దాదాపు 75 కేలరీలు మాత్రమే ఉండి, అధిక నాణ్యత గల ప్రోటీన్‌తో పాటు అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. గతంలో గుండె ఆరోగ్యానికి సంబంధించి కొలెస్ట్రాల్‌పై ఉన్న ఆందోళనలను పక్కన పెడుతూ, ఆరోగ్యవంతులు గుడ్లను తమ ఆహారంలో చేర్చుకోవడం సురక్షితమని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వంటి సంస్థలు స్పష్టం చేశాయి. తాజా నివేదికల ప్రకారం గుడ్ల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే 9 రకాల అమైనో ఆమ్లాలు కండరాల మరమ్మతుకు, శరీర దృఢత్వానికి దోహదపడతాయి. మెదడు పనితీరు, జ్ఞాపకశక్తికి అవసరమైన 'కోలిన్' గుడ్లలో పుష్కలంగా ఉంటుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే ల్యూటిన్, జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. గుడ్లు తినడం వల్ల చాలామందిలో చెడు కొలెస్ట్రాల్‌పై ప్రభావం చూపదని, మంచి కొలెస్ట్రాల్‌ను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. సాధారణంగా ఆరోగ్యవంతులు రోజుకు 1-2 గుడ్లు తినవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. వేయించిన గుడ్ల కంటే ఉడకబెట్టినవి లేదా పోచ్డ్ గుడ్లు తినడం వల్ల పోషకాలు సంపూర్ణంగా లభిస్తాయని వారు వివరిస్తున్నారు.

# రూపాయి విలువను కాపాడడానికి ఆర్‌బీఐ బంగారం అమ్మిందా? ఇదీ అసలు నిజం!

బంగారం అమ్మలేదని ప్రకటించిన ఆర్‌బిఐ – ఇదే విషయాన్ని స్పష్టం చేసిన కేంద్రం

బ్లూమ్‌బెర్గ్ నివేదికలో నిజం లేదని స్పష్టీకరణ – దేశంలో 880 టన్నుల బంగారం ఉన్నట్లు వెల్లడి

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా పడిపోతున్న రూపాయి విలువను కాపాడటానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సంచలన నిర్ణయం తీసుకుందంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. విదేశీ మారక నిల్వలను పెంచుకునేందుకు ఏకంగా 12 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని విక్రయించిందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. అయితే అంతర్జాతీయంగా వైరల్ అవుతున్న ఈ సంచలన వార్తను కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ ఖండించాయి.

**తప్పుడు వార్తలు**

బంగారం నిల్వలను విక్రయించినట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆర్‌బీఐ బుధవారం అధికారికంగా ప్రకటించింది. తమ వద్ద ఉన్న భౌతిక బంగారు నిల్వలలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతానికి దేశంలో 880.52 టన్నుల బంగారం సురక్షితంగా ఉందని, ఇలాంటి విషయాల్లో కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రజలకు సూచించింది.

**పీఐబీ అధికారిక ప్రకటన**

కేంద్ర ప్రభుత్వ అధికారిక పీఐబీ ఫ్యాక్ట్ చెక్ సైతం ఈ నివేదికను కొట్టిపారేసింది. విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా తగ్గలేదని, మరింత పెరిగిందని స్పష్టం చేసింది. సెప్టెంబర్ 2025 చివరి నాటికి బంగారం వాటా 13.92 శాతంగా ఉండగా, 2026 మార్చి 31 నాటికి అది 16.70 శాతానికి పెరిగిందని గణాంకాలతో సహా వివరించింది. మే 22 నాటికి ఈ వాటా 16.85 శాతానికి చేరినట్లు వెల్లడించింది.




**బ్లూమ్‌బెర్గ్ నివేదికలో ఏముంది?**

మే 22తో ముగిసిన రెండు వారాల్లో ఆర్‌బీఐ సుమారు 12 బిలియన్ డాలర్ల బంగారాన్ని అమ్మి ఉండొచ్చని బ్లూమ్‌బెర్గ్ తన నివేదికలో అంచనా వేసింది. ఆ డబ్బుతో 7.5 బిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీని కొనుగోలు చేసిందని పేర్కొంది. మార్కెట్లో రూపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోకుండా కాపాడటానికే ఆర్‌బీఐ ఈ విక్రయాలు జరిపిందని సదరు సంస్థ రాసుకొచ్చింది. కానీ కేంద్రం మాత్రం ఆ నివేదికను పూర్తిగా తోసిపుచ్చింది.

**లండన్ బ్యాంకుల్లో సేఫ్**

భారతదేశానికి చెందిన మొత్తం 880.52 మెట్రిక్ టన్నుల బంగారంలో 77 శాతం నిల్వలు ప్రస్తుతం దేశంలోనే భద్రంగా ఉన్నాయి.

గత ఆరు నెలల క్రితం వరకు దేశంలో 66 శాతం బంగారం మాత్రమే ఉండేది. మిగిలిన విదేశీ నిల్వలను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వంటి అంతర్జాతీయ బ్యాంకుల్లో భద్రపరిచినట్లు ఆర్‌బీఐ తన అర్ధవార్షిక నివేదికలో స్పష్టం చేసింది.

# సన్‌రైజర్స్‌కు షాక్.. ఐపీఎల్ 2027కు ప్యాట్ కమిన్స్ దూరం?

వచ్చే ఏడాదంతా ఆస్ట్రేలియాకు బిజీ షెడ్యూల్ – వన్డే వరల్డ్ కప్, యాషెస్ సిరీస్‌కు కమిన్స్ కీలకం

ఫ్రాంచైజీ క్రికెట్ కంటే ఆస్ట్రేలియాకే ప్రాధాన్యమన్న బౌలర్ – గాయాల నేపథ్యంలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్న ఆస్ట్రేలియా బోర్డు


సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వచ్చే ఐపీఎల్ సీజన్‌కు దూరం కానున్నట్లు హింట్ ఇచ్చాడు. ఆస్ట్రేలియా జట్టుకు రాబోయే రోజుల్లో వరుసగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఉండటమే దీనికి ప్రధాన కారణం. దేశం తరపున ఆడే టెస్టు మ్యాచ్‌లు, వన్డే వరల్డ్ కప్‌కే తన మొదటి ప్రాధాన్యం అని ఈ స్టార్ బౌలర్ స్పష్టం చేశాడు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఏదో ఒక దశలో విరామం తీసుకోవడం తప్పదని అన్నాడు.

**దేశానికే తొలి ప్రాధాన్యం**

వచ్చే ఏడాది ఆస్ట్రేలియా జట్టుకు చాలా బిజీ షెడ్యూల్ ఉంది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో భారత్‌తో నాలుగు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత మార్చిలో ఇంగ్లండ్‌తో చారిత్రక టెస్ట్ మ్యాచ్, ఆ వెంటనే ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్ ఉన్నాయి. ఇక అక్టోబర్, నవంబర్ నెలల్లో వన్డే వరల్డ్ కప్ కూడా జరగనుంది. ఇంత పెద్ద షెడ్యూల్ మధ్యలో ఐపీఎల్ ఆడటం వల్ల వర్క్‌లోడ్ ఎక్కువవుతుందని కమిన్స్ ఆందోళన వ్యక్తం చేశాడు.

**ఆరెంజ్ ఆర్మీకి పెద్ద దెబ్బ**

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కమిన్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తూ ఏడాదికి రూ.18 కోట్ల భారీ పారితోషికం అందుకుంటున్నాడు. అంత డబ్బును పక్కనపెట్టి మరీ అతడు లీగ్‌కు దూరం కావాలని అనుకోవడం ఆరెంజ్ ఆర్మీకి పెద్ద ఎదురుదెబ్బే. అయితే ఐపీఎల్‌లో ఆడాలా? వద్దా? అనే విషయంపై ఫ్రాంచైజీ యాజమాన్యంతో మాట్లాడి టోర్నమెంట్‌కు కొన్ని రోజుల ముందే తుది నిర్ణయం తీసుకుంటానని కమిన్స్ వెల్లడించాడు.





**గాయాల భయంతోనే విరామం**

గతంలో వెన్నునొప్పి కారణంగా కమిన్స్ కొన్ని ముఖ్యమైన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఫాస్ట్ బౌలర్లకు గాయాలు అయ్యే అవకాశం ఎక్కువగా ఉండటంతో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కూడా సీనియర్ బౌలర్ల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. కమిన్స్‌తో పాటు మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్‌లను కూడా కొన్ని సిరీస్‌లలో ఆడించకుండా విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నారు. యాషెస్ సిరీస్ కంటే ముందే తనకు కచ్చితంగా బ్రేక్ కావాలని కమిన్స్ కోరుకుంటున్నాడు.

**కెరీర్‌లోనే అత్యుత్తమ కాలం**

రాబోయే 18 నెలల కాలం తమ జట్టుకు చాలా కీలకమని కమిన్స్ అభిప్రాయపడ్డాడు. వరుసగా పెద్ద సిరీస్‌లు ఆడటం కష్టమే అయినప్పటికీ భవిష్యత్తులో వెనక్కి తిరిగి చూసుకుంటే ఇది తమ కెరీర్‌లోనే అత్యంత గొప్ప కాలంగా నిలిచిపోతుందని అన్నాడు. ఒకవేళ ఐపీఎల్ నుంచి కమిన్స్ తప్పుకొంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కొత్త కెప్టెన్‌ను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



# మెరిసే సాలీడు... ఎప్పుడైనా చూశారా?

అంగోలాలోని లిసిమా పీఠభూమిలో డజన్ల కొద్దీ కొత్త జీవజాతుల గుర్తింపు

పరిశోధనలో నీలి రంగులో మెరిసే సాలీడు, కొత్త రకం తూనీగలు కనుగొనబడ్డాయి

దశాబ్దాల అంతర్యుద్ధం, క్లిష్టమైన భూభాగం కారణంగా ఈ ప్రాంతంపై జరగని పరిశోధన

కొత్త జాతులను కనుగొనడమే కాకుండా, వాటి ఆవాసాలను కాపాడటమే లక్ష్యం

ప్రపంచవ్యాప్తంగా జీవ వైవిధ్యం క్షీణిస్తున్న తరుణంలో, అంగోలాలో జరిగిన ఒక పరిశోధన ఆశాకిరణాలను రేకెత్తిస్తోంది. తూర్పు అంగోలాలోని లిసిమా పీఠభూమిలో శాస్త్రవేత్తల బృందం జరిపిన యాత్రలో, విజ్ఞాన ప్రపంచానికి ఇంతవరకు తెలియని డజన్ల కొద్దీ కొత్త జీవజాతులను కనుగొన్నారు. ఆఫ్రికాలోని అతిపెద్ద జీవ వైవిధ్య రహస్య ప్రదేశాలలో ఒకటిగా భావిస్తున్న ఈ ప్రాంతంలో ఈ ఆవిష్కరణ చోటుచేసుకుంది. దశాబ్దాలపాటు సాగిన అంతర్యుద్ధం, చేరుకోవడానికి వీలులేని భౌగోళిక పరిస్థితుల కారణంగా లిసిమా పీఠభూమిపై ఇప్పటివరకు పెద్దగా పరిశోధనలు జరగలేదు. ఫిబ్రవరిలో 'ది వైల్డర్‌నెస్ ప్రాజెక్ట్' ఆధ్వర్యంలో 16 మంది నిపుణులతో కూడిన బృందం 'కస్సాయ్ లైఫ్ అట్లాస్' పేరుతో ఈ సర్వేను నిర్వహించింది. ఈ యాత్రలో అతినీలలోహిత కాంతిలో నీలి రంగులో మెరిసే క్రౌన్డ్ క్రాబ్ స్పైడర్, విషపూరితమైన లేడీబర్డ్ పురుగును పోలి ఉండే ఆర్బ్-వెబ్ స్పైడర్ వంటివి శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచాయి. వీటితో పాటు 8 కొత్త రకాల తూనీగలు, 8 కొత్త రకాల చిమ్మటలు, 3 రకాల గొల్లభామ జాతులను కూడా గుర్తించారు. వర్షాకాలం కావడంతో బురదలో వాహనాలు కూరుకుపోవడం, మలేరియా బారినపడటం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఈ యాత్రను పూర్తి చేసినట్లు యాత్రా బృంద నాయకుడు రాబ్ టేలర్ తెలిపారు. ఈ సర్వేలో లభించిన ఆధారాలను పూర్తిగా విశ్లేషించడానికి, కొత్త జాతులను అధికారికంగా వర్గీకరించడానికి కొన్ని నెలల నుంచి సంవత్సరాల సమయం పట్టవచ్చని ఆయన వివరించారు. కొత్త జాతులను కనుగొనడమే కాకుండా, అవి ఆధారపడి ఉన్న ఆవాసాలను కాపాడటమే తమ అసలు లక్ష్యమని టేలర్ స్పష్టం చేశారు. ఈ పరిశోధన భవిష్యత్తులో ఈ పీఠభూమికి మరింత పటిష్టమైన రక్షణ కల్పించడానికి దోహదపడుతుందని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మంచి ఉన్నత విద్యను అందించడమే లక్ష్యం

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్



గూడూరు (సింధూరదర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా; మంచి ఉన్నత విద్యను అందించి దేశానికి ఉత్తమ పౌరులను అందించడమే లక్ష్యంగా కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం యూనివర్సిటీ స్థాపించడం జరిగిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ వెల్లడించారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని బ్రాహ్మణ సేవా సంఘం కళ్యాణ మండపంలో కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం యూనివర్సిటీ స్పాట్ అడ్మిషన్ల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కంచి కామకోటి పీఠం జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాములవారి మార్గదర్శకం తో యువతకు క్రమశిక్షణ శిక్షణ విలువలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో యూనివర్సిటీ స్థాపించామని తెలిపారు అలాగే పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇస్తున్నామని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఆనిమెళ్ళ శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా విలువలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో యూనివర్సిటీ స్థాపించడమే కాకుండా పేద విద్యార్థులకు ఫీజురాయితీ ఇవ్వడం ఎంతో అభినందనీయమని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిన్ వెంకటరమణ , సురేంద్ర మైధిలి ,బ్రాహ్మణ సంఘ సభ్యులు లలితమ్మ , పురుషోత్తం, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో ఎస్ఇగా బాధ్యతలు స్వీకరించిన కరీం

మార్కా పురం, (సింధూరదర్శిని): ఏపి సిపిడిసిఎల్ మార్కా పురం జిల్లాకు తొలి ట్రాన్స్‌కో సూపరిం టెండెంట్ ఆఫ్ ఇంజి నీరింగ్ (ఎస్ఇ)గా ఎస్ఏ కరీం బుధవారం తన కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కరీంకు ఇఇ నాగేశ్వర రావు, ఏడిఇ షియా నాయక్‌తో పాటు పలువురు ట్రాన్స్ కో అధికారులు బొకే అందజేసి అభినందలు తెలిపారు.



# సేవ చేయడమే సి.ఆర్.ఫౌండేషన్ లక్ష్యం

**చావా వాసుదేవ రావు దాతృత్వం అభినందనీయం**

**సి.ఆర్.ఫౌండేషన్‌కు ఎకరా వితరణ**

**సి.ఆర్.ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ, సి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు**

గూడూరు (సింధూర దర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండల పరిధిలోని పారిచేర్ల వారి పాలెంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చావా వాసుదేవరావుకి చెందిన ఎకరా భూమిని బుధవారం గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సి.ఆర్ ఫౌండేషన్‌కు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా సి.ఆర్‌ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పైగా ప్రారంభించబడిన సి ఆర్ ఫౌండేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలియజేశారు. హైదరాబాదులో ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్ దేశంలోనే అత్యంత పేరు ప్రతిష్టలు సంపాదించి 150 మంది సీనియర్ సిటిజనులకు నిర్ణయంగా ఉందన్నారు. సి ఆర్ ఫౌండేషన్ తరపున ఒక మహిళ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మరియు సిఆర్ పాలి క్లినిక్ , ఎన్ ఆర్ ఆర్ రీసెర్చ్ సెంటర్, విశాలమైన గ్రంథాలయం, తదుపరి కార్యకలాపాలు విజయవంతంగా నడుస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గుంటూరులో నాలుగు ఎకరాల్లో విస్తీర్ణంలో సి ఆర్ ఫౌండేషన్ పేరుతో ఓల్డ్ ఏజ్ హోమ్, ఆర్ఫన్స్ చిల్డ్రన్ హోం నిర్మించబోతున్నట్లు తెలిపారు. కడపలో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హోమ్‌నీ వచ్చే నెల నుంచి ప్రారంభించడం జరుగుతోంది. ఈ సందర్భంగా గూడూరులో చావా వాసుదేవరావు దాతృత్వంలో, వాళ్ల సతీమణి, కుమారుడు చావాహర్షవర్ధన్ పేరుతో సిఆర్ ఫౌండేషన్ అనుబంధంగా ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కే.నారాయణ, ముప్పాళ్ళ నాగేశ్వరరావు వాసుదేవరావు వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు బి కే ఎం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్, చావా వాసుదేవ రావు కుమారుడు చావా హర్షవర్ధన్, అమరావతి హాస్పిటల్ అధినేతలు డాక్టర్ రమణయ్య, డాక్టర్ నిర్మల, సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్, నగర కన్వీనర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణే లక్ష్యం

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో విస్తృత తనిఖీలు**



గూడూరు( సింధూర దర్శిని) 3 జూన్ నెల్లూరు జిల్లా ; పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు విస్తృతంగా కార్డెన్ సర్చ్ అండ్ ఆపరేషన్ సీఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ మరియు ప్రజల్లో భద్రత భావం పెంపొందించేందుకు జిటల్ మ్యాపింగ్ ద్వారా క్రైమ్ స్పాట్స్ గుర్తింపు, రౌడీషీటర్లు, అనుమానితులు, పరారీ నిందితులు, గంజాయి మరియు ఇతర నిషేధిత పదార్థాలు, అనుమానాస్పద వాహనాలు మరియు అక్రమ కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా ఉంచుతున్నారు. ఈ ఆదేశాల బుధవారం ఉదయం నుండే గూడూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిపేట ప్రాంతంలో విస్తృత కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది అని తెలిపారు. ఈ కార్యక్రమం గూడూరు వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, గూడూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు 25 మంది పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం పాల్గొని ఇంటింటా తనిఖీలు చేపట్టింది. ఈ ఆపరేషన్ సందర్భంగా సుమారు 150 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలను పరిశీలించారు. తనిఖీలలో సరైన పత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకొని తదుపరి పరిశీలన నిమిత్తం పోలీసుల ఆధీనంలో ఉంచారు. తనిఖీల అనంతరం స్థానిక ప్రజలను సమావేశపరచి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో కొత్త వ్యక్తులు నివాసం ఉంటే వారి వివరాలను తెలుసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, రోడ్డు భద్రతా నిబంధనల పాటింపు, ఆస్తి సంబంధిత నేరాల నివారణ మరియు సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్‌ను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

# ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించండి


**పరిష్కారంలో అలసత్వం సహించేది లేదు – నీటి సంరక్షణతో భూగర్భ జల మట్టం పెంపుదల**

**డ్వామా, ఇరిగేషన్ అధికారులు జలాధార – జలహారతి పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జూన్ 12 న పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పారిశుధ్యం, రక్షిత మంచి నీరు ఏర్పాటును పర్యవేక్షించాలి: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి( సింధూరదర్శిని) 3 జూన్ తిరుపతి జిల్లా ; రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా జూన్ 07 నుండి జూన్ 20 వరకు రెండు వారాలు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయం తో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం పి జి ఆర్ ఎస్ వినతుల పరిష్కారం, జలాధార -- జలహారతి, యోగాంధ్ర, పాఠశాల పునః ప్రారంభం, తదితర కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే మండల స్థాయి పిజిఆర్ఎస్ కు వచ్చే సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, మండల స్థాయిలో సమస్యల పరిష్కారం పై అలసత్వం చూపుతున్న కారణంగా జిల్లా స్థాయిలో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కు వినతులు పోటెత్తుతున్నాయన్నారు. జిల్లాలో ఏప్రిల్ 6 నుండి జూన్ 1 వరకు సుమారు 9 వారాల పాటు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మండల స్థాయిలో ఒక్క దరఖాస్తు కూడా అందకపోవడం శోచనీయమన్నారు. తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమంపై అవగాహన కలిగించాలన్నారు. పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జలాధార – జలహారతి కార్యక్రమం ద్వారా జిల్లాలో డ్వామా, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మిగిలిన కార్యక్రమాల కంటే ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 80 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన పనులు శుక్రవారం లోపు పూర్తి చేయాలన్నారు. భూగర్భ జల మట్టం గత సంవత్సరంతో పోల్చుకుంటే కొంత తక్కువగా ఉన్నదని, జలాధార– జలహారతి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ పనులు చేపట్టి భూగర్భ నీటి మట్టం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఏపిఓ, ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ లు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన జలధార – జల హారతి పథకంలో భాగంగా మండల పరిధిలో చేపట్టిన నీటి సంరక్షణ పనులపై ప్రజలకు విస్తృతస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఏక్ ఫెడ్ మా కె నామ్ (అమ్మ పేరు పై ఒక చెట్టు) కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గృహాల వద్ద నెలకు తగిన విధంగా చెట్లను ఎంపికచేసి నాటి వాటి సంరక్షణ పనులు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం పై ప్రణాళికలను రూపొందించాలన్నారు. జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో తరగతి గదులు, విశ్రాంతి గదులు, వంట గది, మారుగుదొడ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగు నీటి ట్యాంక్‌లను శుద్ధి చేయించి నీటిని నింపాలని సూచించారు. వంట శాలకు అవసరమైన సామగ్రితో పాటు వంట గ్యాస్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా చూడాలన్నారు. అంతర్జాతీయ యోగాంధ్రలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7నుండి 20వరకు రెండు వారాలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంపిడిఓలు, జిల్లా స్థాయిలో సోషల్ వెల్ఫేర్ డిడిలు నోడల్ అధికారిగా ఉండి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాల న్నారు. కార్యక్రమంలో భాగంగా జూన్ 7న ఎస్ వి జూ పార్క్ నందు జూన్ 12న చంద్రగిరి కోట నందు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన మాస్టర్ ట్రైనర్ల ఎంపిక, పిడి ట్రైనర్ ల ఎంపిక చేపట్టాలన్నారు. టూరిజం, డిఈఓ, సంక్షేమ వసతి గృహాల అధికారులు కార్యక్రమ నిర్వహణ భాధ్యత చూసుకోవాలన్నారు. ఎన్ జిఓలను, యోగా అభ్యాసకులను కార్యక్రమంలో భాగ స్వామ్యం చేసి పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్‌లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ లు, డ్వామా ఏ పి డి లు, ఏ పి ఓ లు, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.





# నిరంతరం రాజంపేట ప్రజల సేవలోనే

**కంటి వెలుగు కార్యక్రమం తో కంటి సమస్యలకు పరిష్కారం – జాబ్ మేళాతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం**

**కంటి అద్దాల పంపిణీతో బాధ్యత తీరిపోలేదు. – రాజంపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నా**

**టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట సింధూరదర్శిని: నిరంతరం రాజంపేట ప్రజలతోనే ఉంటానని, కంటి వెలుగు కార్యక్రమంతో కంటి సమస్యలు,జాబ్ మేళా తో నిరుద్యోగ సమస్యలకు తమ వంతు పరిష్కారం చూపామని,భవిష్యత్తులో రాజంపేట అభివృద్ధికి ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి మరింతగా చొరవ చూపి రాజంపేట ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ముందుకు వెళ్తానని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వైద్య సేవలు అందుకున్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా కంటి అద్దాలు పంపిణీ చేయడం తో పాటు అవసరమైన వారికి ఆపరేషన్ చేయించామని,భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలతో పాటు పేదలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమాన్ని రాజంపేటలో నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు తమ వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని, ఇందుకు ప్రతి ఒక్కరూ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మన్నూరు సొసైటీ అధ్యక్షులు ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వర్ నాయుడు,కౌన్సిలర్ రాజేష్,మండల అధ్యక్షులు, రవికుమార్ నాయుడు,గజ్జల నరసింహారెడ్డి,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు,కో క్లస్టర్ ఇంచార్జ సతీష్ నాయుడు,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ మహమ్మద్ అలీ,వడ్ల అంజిబాబు ఆచారి,రేడియంట్ సంస్థ సభ్యులు మనోజ్ రెడ్డి,విజన్ 2047 సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సినిమా న్యూస్




2009లో గిల్లి అంటూ అనిత పాత్రతో కన్నడ అభిమానుల హృదయాలు దోచుకున్న రకుల్ ప్రీత్ సింగ్.. 2011లో కెరటం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

## పెద్ది కౌంట్ డౌన్.. ఇక హౌస్ ఫుల్స్ సందడేనా?



టాలీవుడ్ మూవీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో పెద్ది ఒకటి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లీడ్ రోల్ లో దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కించిన ఆ భారీ పాన్ ఇండియా చిత్రం విడుదలకు సిద్ధమవుతుండటంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చాలా కాలం తర్వాత ఒక పెద్ద స్టార్ హీరో సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో ప్రేక్షకులతో పాటు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఓ రేంజ్ లో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ ఏడాది సంక్రాంతి సీజన్ తర్వాత తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సినిమాల సందడి అంతగా కనిపించలేదు. మీడియం రేంజ్, చిన్న సినిమాలు వరుసగా విడుదలైనా, భారీ స్థాయిలో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్టార్ హీరో సినిమా మాత్రం రాలేదు. దీంతో అనేక ప్రాంతాల్లో థియేటర్ల ఆక్యుపెన్సీ ఆశించిన స్థాయిలో లేకపోయింది. ఇప్పుడు ఆ పరిస్థితిని ఛేంజ్ చేసే మూవీగా పెద్దిని అంతా భావిస్తున్నారు. నిజానికి ఆ సినిమా ప్రకటించినప్పటి నుంచే ఆడియన్స్ లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఉప్పెనతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సనా, రామ్ చరణ్ తో చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో మొదటినుంచే ఆసక్తి పెరిగింది. దీనికి తోడు సినిమా కోసం సెలెక్ట్ చేసిన క్రూ అండ్ క్యాస్టింగ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ముఖ్యంగా విలేజ్ బ్యాక్ డ్రాప్, స్పోర్ట్స్ ఎలిమెంట్స్, ఎమోషన్స్ తో కూడిన కథతో సినిమా తెరకెక్కుతుండడం ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచింది. రామ్ చరణ్ కొత్త లుక్, రోల్స్ క్యారెక్టరైజేషన్ కూడా అభిమానులను ఆకట్టుకున్నాయి. సినిమా విడుదలకు ముందు మూవీ టీమ్ ఓ రేంజ్ లో ప్రమోషన్లు నిర్వహించింది. సౌత్ స్టేట్స్ తో పాటు నార్త్ లో పలు నగరాల్లో ప్రమోషనల్ ఈవెంట్స్ చేపట్టింది. దీంతో పెద్దిపై పాన్ ఇండియా వైడ్ గా కూడా దృష్టి పడింది. విడుదల తేదీ వరకు సినిమాపై ఉన్న హైప్ తగ్గకుండా చిత్ర యూనిట్ జాగ్రత్తలు తీసుకుంది. ఇక అడ్వాన్స్ బుకింగ్స్ విషయానికి వస్తే, రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో టికెట్లకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. అంతే కాదు.. ఫస్ట్ డే షోలు హౌస్ ఫుల్ అయిపోయినట్లు సమాచారం. దీంతో థియేటర్ యజమానులు సాలిడ్ వసూళ్లపై హోప్స్ పెట్టుకున్నారు. అయితే ఒక సినిమా విజయాన్ని చివరికి నిర్ణయించేది ప్రేక్షకుల రెస్పాన్స్. భారీ అంచనాలు, స్ట్రాంగ్ ప్రమోషన్స్, అడ్వాన్స్ బుకింగ్స్ అన్నీ ఉన్నప్పటికీ విడుదల తర్వాత వచ్చే టాక్ కీలకంగా మారనుంది. కథ, ఎమోషన్స్, ఎంటర్టైన్మెంట్ ప్రేక్షకులకు కనెక్ట్ అయితే సినిమాకు భారీ కలెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే చాలా రోజుల తర్వాత తెలుగు రాష్ట్రాల థియేటర్లలో మళ్లీ హౌస్ ఫుల్ బోర్డులు కనిపిస్తాయి. ఏదేమైనా పెద్దిపై ప్రస్తుతం ఉన్న అంచనాలు చూస్తే బాక్సాఫీస్ వద్ద హై రేంజ్ ఓపెనింగ్స్ నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆ అంచనాలను సినిమా ఎంతవరకు అందుకుంటుందో.. విడుదల తర్వాత ప్రేక్షకుల జడ్జిమెంట్ ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## డాన్ 3 వివాదంలో బిగ్ ట్విస్ట్



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ వర్సెస్ ఫర్హాన్ అఖ్తర్ వివాదం గురించి తెలిసిందే. ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియన్ సినీ ఎంప్లాయిస్ (ఖీఔ×జజు) సింగ్ పై సహాయనిరాకరణను ప్రకటించింది. అయితే ఈ వివాదంలో వరుస ట్విస్టులు ఆశ్చర్యపరుస్తున్నాయి. తాజా సమాచారం మేరకు ఈ హైడ్రామా ఒక కీలక మలుపు తిరిగింది. ఫర్హాన్ అక్తర్ ప్రతిష్టాత్మక చిత్రం -డాన్ 3- నుండి రణ్‌వీర్ అకస్మాత్తుగా తప్పుకోవడంతో ఆయనపై విధించిన నాన్-కోఆపరేషన్ (సహాయ నిరాకరణ) ఆదేశాలను ఫెడరేషన్ అధికారికంగా ఉపసంహరించుకుంది. జూన్ 3 (బుధవారం) న విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఈ ఆదేశాలను తక్షణమే రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ప్రకటించింది. ఇండస్ట్రీలో శాంతియుత వాతావర ణాన్ని, ఐక్యతను కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ వివాదంలో -ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్- (ఐఎంపిపిఏ) జోక్యం చేసుకుని జరిపిన చర్చలు, సంప్రదింపులు ఫెడరేషన్ మెట్టు దిగడానికి ప్రధాన కారణమయ్యాయి. సినీ పరిశ్రమలోని అంతర్గత విభేదాలను సుదీర్ఘ ఘర్షణల ద్వారా కాకుండా పరస్పర అవగాహన - చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని భావిస్తున్నట్లు ఎఫ్‌డబ్ల్యూఐసిఇ తెలిపింది. తమ మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా ముగించేందుకు ఈ అడుగు వేసినట్లు స్పష్టం చేస్తూ... ఈ వివాద పరిష్కారానికి చొరవ చూపిన ఐఎంపీపీఏకి ఫెడరేషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అయితే రణ్‌వీర్ సింగ్ నుండి చట్టపరంగా గట్టి కౌంటర్ ఎదురైన మరుసటి రోజే ఈ ఉపసంహరణ జరగడం గమనార్హం. తనపై విధించిన చట్టవిరుద్ధమైన నిషేధాన్ని ఎత్తివేయాలంటూ రణ్‌వీర్ ఇంతకు ముందు ఫెడరేషన్‌కు లీగల్ నోటీసులు పంపారు. దీనిపై మీడియా సమావేశంలో మాట్లాడిన ఎఫ్‌డబ్ల్యూఐసిఇ చీఫ్ అడ్వైజర్ అశోక్ పండిట్.. రణ్‌వీర్ నుండి లీగల్ నోటీసు అందిన మాట నిజమేనని..దానికి తాము చట్టపరమైన మార్గాల ద్వారానే సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే ఎవరినీ నిషేధించే అధికారం మాకు లేదు. మేము రణ్‌వీర్ స్టార్‌డమ్‌ను గౌరవిస్తాము. ఆయన స్వయంగా వచ్చి మాతో కూర్చుని ఈ సమస్యకు ఒక చక్కని ముగింపు పలుకుతారని ఆశిస్తున్నామని పండిట్ పిలుపునిచ్చారు. ప్రస్తుతానికి నిషేధాజ్ఞల ను ఎత్తివేసినా.. పలు నిర్మాతల సంఘాలతో ఈ విషయమై చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని ఫెడరేషన్ వెల్లడించింది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం కనుగొనే ప్రయత్నంలో తమకు సహకరించాల్సిందిగా రణ్‌వీర్ సింగ్‌కు ఫెడరేషన్ లీగల్ బాడీ విజ్ఞప్తి చేసింది. గత కొన్ని వారాలుగా బాలీవుడ్ లో తీవ్ర చర్చకు దారితీసిన -డాన్ 3- వివాదం... ఫెడరేషన్ తన పట్టు విడువడంతో ప్రస్తుతానికి సద్దుమణిగినట్లు కనిపిస్తోంది. మరి ఈ పరిణామంపై రణ్‌వీర్ సింగ్ వర్గం ఎలా స్పందిస్తుందో చూడాలి. నటీనటులు చట్టపరంగా గట్టిగా నిలబడినప్పుడు మాత్రమే ఇటువంటి సినీ కార్మిక సంఘాలు వెనక్కి తగ్గుతుండటం చూస్తుంటే.. ఇండస్ట్రీలో ఫెడరేషన్ల పట్టు కేవలం చిన్న నటులు, సాంకేతిక నిపుణులపైనే సాగుతుందని.. స్టార్ హీరోల ఇమేజ్- లీగల్ పవర్ ముందు వారి పంతాలు సాగవని ఈ పరిణామం నిరూపిస్తోందని కామెంట్లు వినిపిస్తున్నాయి

## నా లైఫ్‌లో అన్నీ ఆలస్యంగానే వచ్చాయి!



తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత బిజీ క్యారెక్టర్ ఆర్టిస్టుల లిస్ట్ లో మురళీ శర్మ పేరు ముందువరుసలో ఉంటుంది. తెరపై కనిపించే ప్రతి పాత్రకు తనదైన శైలిలో ప్రాణం పోసే ఈ నటుడు నేడు దర్శకుల మొదటి ఎంపికగా మారిపోయారు. అయితే ఆయన కెరీర్‌ను పరిశీలిస్తే ఈ స్థాయికి చేరుకోవడం అంత సులభంగా జరగలేదని తెలుస్తుంది. ముఖ్యంగా తన జీవితంలో అవకాశాలు, సక్సెస్‌లు అన్నీ ఆలస్యంగానే వచ్చాయని మురళీ శర్మ స్వయంగా చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మురళీ శర్మ తన పర్సనల్ లైఫ్ తో పాటూ, కెరీర్ జర్నీ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రేమ వివాహం చేసుకున్న విషయాన్ని గుర్తు చేసుకుంటూ, చిన్న వయసులో పెళ్లి చేసుకుంటానంటే కుటుంబ సభ్యులు అభ్యంతరం చెప్పేవారేమో కానీ, తన లైఫ్ లో ప్రతిదీ ఆలస్యంగా జరగడంతో అలాంటి సమస్య ఎదురుకాలేదని అన్నారు. నటుడిగా కెరీర్ ప్రారంభించినప్పుడు హీరో అవ్వాలనే కలతో ఇండస్ట్రీలో అడుగుపెట్టానని, కానీ అవకాశాలు రావడం మొదలయ్యే సమయానికి తన వయసు, రూపం కారణంగా తండ్రి పాత్రలకు మారాల్సి వచ్చిందని వెల్లడించారు. అయినప్పటికీ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడమే తన విజయానికి కారణమని చెప్పారు. తనకంటే ప్రతిభావంతులైన ఎంతోమంది నటులు ఆశించిన స్థాయికి చేరుకోలేకపోయారన్నారు. బహుశా తాను టార్గెట్ కోసం మొండిగా పట్టుదలతో ముందుకు సాగడమే దానికి కారణం కావొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే టార్గెట్ ను రీచ్ అయ్యే క్రమంలో మధ్యలో కొన్నాళ్ల పాటూ తాను దాన్నుంచి డీవియేట్ అయిన విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు. కొంతకాలం ప్రొడక్షన్ విభాగంలో పనిచేయడంతో పాటు జర్నలిస్టుగానూ సేవలందించినట్టు పేర్కొన్నారు. జర్నలిజాన్ని మాత్రం ఎంతో ఇష్టపడి చేశానని, దాదాపు ఆరు నుంచి ఏడు సంవత్సరాలు ఆ రంగంలో కొనసాగానని చెప్పారు. సహజంగా రచనలు చేయగలనని, ఇప్పటికీ తన భార్య సెలబ్రిటీ కాలమ్స్ రాయమని ప్రోత్సహిస్తుంటుందని వెల్లడించారు. ఇక మురళీ శర్మ వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే, ఆయన భార్య అశ్విని కల్సేకర్ కూడా ప్రముఖ నటి. హిందీ టెలివిజన్, సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ముఖ్యంగా బద్రినాథ్ సినిమాలో తమన్నా మేనత్త పాత్రలో ఆమె చెప్పిన డైలాగులు ప్రేక్షకులకు ఇప్పటికీ గుర్తుంటాయి. హిందీ క్రైమ్ సీరీస్‌లతో పాటు అనేక సినిమాల్లో నటించిన అశ్విని, తన కెరీర్లో ఎంతో సపోర్ట్ గా నిలిచినట్టు మురళీ శర్మ చెప్పారు. తెనాలిలో పుట్టి, ముంబైలో పెరిగిన మురళీ శర్మ, మొదట బాలీవుడ్‌లో గుర్తింపు సంపాదించినప్పటికీ, నిజమైన స్టార్‌డమ్ మాత్రం టాలీవుడ్ లోనే దక్కింది. భలే భలే మగాడివోయ్, నిన్ను కోరి, అల వైకుంఠ పురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి సినిమాల్లో ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించాయి. హీరోగా కాకపోయినా, ప్రతి సినిమాలో తన నటనతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తూ మురళీ శర్మ నేడు పాత్రే హీరో అయ్యే స్థాయికి ఎదిగారు. ఆలస్యంగా వచ్చిన అవకాశాలను విజయాలుగా మలచుకున్న ఆయన ప్రయాణం కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

## 4యుగాలను కవర్ చేసిన ఏకైక పాన్ ఇండియా హీరో!

సాధారణంగా కల్ట్ క్లాసిక్ మొదలుకొని మాస్, యాక్షన్ , ఫిక్షన్ వరకు ఎన్నో చిత్రాలు తెరపై సందడి చేశాయి. ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడమే కాకుండా నిజాలను తెరపై చూపించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే మన సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించడంలో దర్శకులు పడిన కష్టాలు వర్ణనాతీతం.

ఇకపోతే హీరోలు కూడా ప్రేక్షకుడి అభిరుచిని దృష్టిలో పెట్టుకొని ఆధ్యాత్మిక చిత్రాలను మొదలుకొని కామెడీ, హారర్ ,రొమాంటిక్, యాక్షన్, ఫ్యామిలీ ఇలా ప్రతి జానర్ లో సినిమాలు చేసి ప్రేక్షకులను అలరిస్తున్నారు.ఇక ప్రత్యేకించి డివోషనల్ జానర్ విషయానికి వస్తే.. రాముడిగా, రావణాసురుడిగా, కృష్ణుడిగా, కంసుడిగా ఇలా ఎన్నో రూపాలలో ప్రేక్షకులను అలరించిన పాత్రల గురించి తెలిసిందే. అయితే వీరంతా ఒక యుగం లేదా రెండు యుగాలలోని పాత్రలతో ప్రేక్షకులను అలరించిన వారే. కానీ ఇక్కడ ఒక హీరో మాత్రం ఏకంగా నాలుగు యుగాలను కవర్ చేస్తూ నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఆయన ఎవరో కాదు పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్. ఒకవైపు తన సినిమాలలో నటిస్తూనే.. మరొకవైపు ఇతర హీరోల సినిమాలలో గెస్ట్ అప్పియరెన్స్ ఇచ్చి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. ఇక ఈయన రొమాంటిక్ మొదలుకొని హారర్, కామెడీ , మాస్, యాక్షన్, సైన్స్ ఫిక్షన్ ఇలా ఒక్కటేమిటి అన్ని జానర్ లను టచ్ చేస్తూ.. ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంటున్నారు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662